ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
గురువారం 20 ఆగస్టు 2026 www. praja jyothi news.com పేజీలు:17



## గంజాయి కేసులో ఇద్దరికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష

- ఒక్కొక్కరికి రూ.5 వేల జరిమానా

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 19, ప్రజాజ్యోతి:**

గంజాయి విక్రయిస్తున్న కేసులో ఇద్దరు నిందితులకు పెద్దపల్లి ప్రిన్సిపల్ జిల్లా, సెషన్స్ కోర్టు మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి రూ.5 వేల జరిమానా విధించింది. ఏ1 జైస్వాల్ మీనా, ఏ2 తహేరా బేగంలకు న్యాయమూర్తి శ్రీమతి కె. సునీత శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించారు. మిగతా 2 లో




**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 19, ప్రజాజ్యోతి:**

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల షాపింగ్ కాంప్లెక్స్ భవనాల అద్దె వ్యవహారం మరోసారి చర్చనీయాంశంగా మారింది. ఏళ్ల తరబడి కొంతమంది చేతుల్లోనే అద్దె భవనాలు కొనసాగడం, అద్దె ఒప్పందం ఒకరి పేరుపై ఉండగా.. షాపుల నిర్వహణ మరొకరు చేపడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తుండటం వివాదానికి దారితీస్తోంది. అంతేకాకుండా తక్కువ అద్దెకు పొందిన భవనాలను ఇతరులకు అధిక అద్దెకు ఇచ్చి లబ్ధి పొందుతున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.

అర్హులైన వారికి అవకాశం కల్పించాలనే డిమాండ్లు చాలాకాలంగా ఉన్నప్పటికీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించలేదని పలువురు పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో జూనియర్ కళాశాల బోర్డు జోక్యంతో ఇటీవల 24 షాపింగ్ కాంప్లెక్స్ భవనాలను పోలీస్ బందోబస్తుతో సీజ్ చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. ఇకపై బహిరంగ వేలం నిర్వహించి నిజమైన అర్హులకు భవనాలు కేటాయిస్తారా? లేక పాత వ్యవహారమే కొనసాగుతుందా? అన్న చర్చ ప్రస్తుతం పెద్దపల్లిలో సాగుతోంది.

### 2001లో కాలేజీ కాంప్లెక్స్ భవనాల నిర్మాణం

రాజీవ్ రహదారిని ఆనుకొని ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కమిటీ ఆలోచన మేరకు 2001లో సుమారు రూ.18 లక్షల వ్యయంతో 24 షాపింగ్ కాంప్లెక్స్ భవనాలను నిర్మించినట్లు తెలుస్తోంది. ఇందుకోసం పలువురి నుంచి ఒక్కొక్కరి వద్ద రూ.75 వేల చొప్పున నిధులు సమకూర్చుకున్నట్లు సమాచారం. నిర్మాణానికి ముందస్తుగా నిధులు సమకూర్చిన వారికి 15 సంవత్సరాల పాటు మార్కెట్ రేటు ప్రకారం అద్దె చెల్లించే విధంగా భవనాలను కేటాయించారు. మిగతా 2 లో

# జూనియర్ కాలేజ్ షాపింగ్ కాంప్లెక్స్ అద్దె సమస్యకు పరిష్కారం లభించేనా?

మొదటిపేజీ తరువాయి

### మూడు దశల్లో అద్దె పెంపు

15 సంవత్సరాల కాలం పూర్తైన తర్వాత ప్రతి మూడు సంవత్సరాలకు ఒకసారి అద్దెను పెంచుతూ ఒప్పందాలను పునరుద్ధరించినట్లు కళాశాల వర్గాలు చెబుతున్నాయి. అయితే ప్రస్తుతం బహిరంగ మార్కెట్‌లో ఉన్న అద్దెతో పోలిస్తే కళాశాల కాంప్లెక్స్ భవనాలకు వసూలవుతున్న అద్దె తక్కువగా ఉందన్న అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. దీంతో బహిరంగ వేలం ద్వారా భవనాలను అద్దెకు ఇవ్వాలని కళాశాల యాజమాన్యం నిర్ణయించింది.

### 2024 మార్చి 31తో ముగిసిన ఒప్పందం

గత 2024 మార్చి 31తో అద్దె ఒప్పందం ముగియడంతో అద్దె పెంచాలని నిర్ణయించి అద్దెదారులకు నోటీసులు జారీ చేసినట్లు అధికారులు తెలిపారు. వారి నుంచి స్పందన లేకపోవడంతో ఈ విషయాన్ని కళాశాల బోర్డు డైరెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. 2024 ఏప్రిల్ 1 నుంచి ఒక్కో భవనానికి నెలకు రూ.8 వేల అద్దె నిర్ణయించినట్లు సమాచారం. అనంతరం బహిరంగ వేలం నిర్వహించి అర్హులకు భవనాలు కేటాయించాలని ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలు వచ్చినట్లు అధికారులు చెబుతున్నారు.అయితే నోటీసులు జారీ చేసినప్పటికీ అద్దెదారులు భవనాలను ఖాళీ చేయకపోవడంతో ఉన్నతాధికారులకు నివేదికలు పంపినట్లు తెలిపారు. పలుమార్లు నోటీసులు జారీ చేసినా స్పందన లేకపోవడంతో చివరకు పోలీస్ బందోబస్తుతో గత వారం షాపింగ్ కాంప్లెక్స్ భవనాలను సీజ్ చేసినట్లు కళాశాల వర్గాలు వెల్లడించాయి.

### అద్దె కాంట్రాక్టు ఒకరు.. షాపు నిర్వహణ మరొకరు..!

గత 25 ఏళ్లుగా జూనియర్ కళాశాల షాపింగ్ కాంప్లెక్స్ అద్దె భవనాల విషయంలో పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది తమ పేర్లపై భవనాలను అద్దెకు తీసుకుని, వాటిని ఇతరులకు అధిక అద్దెకు ఇస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. అద్దె ఒప్పందం ఒకరి పేరుపై ఉండగా.. వాస్తవంగా వ్యాపారం నిర్వహిస్తున్నది మరొకరనే ఆరోపణలు కూడా చర్చకు వస్తున్నాయి.ఉపాధి అవకాశాలు లేని వారికి వ్యాపారం చేసుకునేందుకు ఉపయోగపడాలనే ఉద్దేశంతో నిర్మించిన ఈ కాంప్లెక్స్ భవనాలు మధ్యవర్తుల చేతుల్లోకి వెళ్లకుండా, నిబంధనల ప్రకారం అర్హులకు మాత్రమే కేటాయించాలని పలువురు కోరుతున్నారు.

### "మళ్లీ మీకే ఇప్పిస్తాం".. మధ్యవర్తుల హడావుడి..?

అద్దె భవనాల వివాదం కొనసాగుతున్న సమయంలోనే కొంతమంది మధ్యవర్తులు, ప్రభావశీల వ్యక్తులు పాత అద్దెదారులను సంప్రదిస్తూ

### "మళ్లీ మీకే షాపులు ఇప్పిస్తాం..

మాకు కొంత డబ్బు ఇవ్వండి" అంటూ ఆశ చూపుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. కొంతమంది ఈ మాటలు నమ్మి డబ్బులు కూడా చెల్లించినట్లు ప్రచారం జరుగుతోంది.బహిరంగ వేలం జరగనున్న నేపథ్యంలో ఇలాంటి ఆరోపణలు తెరపైకి రావడం చర్చనీయాంశంగా మారింది. బహిరంగ వేలం నిజంగా పారదర్శకంగా నిర్వహిస్తేనే అర్హులైన వారికి అవకాశం దక్కుతుందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

### పారదర్శక వేలంపైనే ఆశలు

ఇప్పటికైనా కళాశాల యాజమాన్యం, బోర్డు అధికారులు స్పష్టమైన విధానాన్ని ప్రకటించి బహిరంగ వేలం ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని స్థానికులు కోరుతున్నారు. ఎలాంటి రాజకీయ లేదా మధ్యవర్తుల ప్రమేయానికి అవకాశం లేకుండా నిబంధనల ప్రకారం అర్హత కలిగిన వారికి షాపింగ్ కాంప్లెక్స్ భవనాలను కేటాయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలా జరిగితే ఏళ్లుగా కొనసాగుతున్న అద్దె వివాదానికి శాశ్వత పరిష్కారం లభించే అవకాశం ఉంటుందని పేర్కొంటున్నారు.

### బహిరంగ వేలం నిర్వహిస్తాం కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి

జూనియర్ కళాశాల బోర్డు డైరెక్టర్ నుంచి ఆదేశాలు వచ్చిన వెంటనే షాపింగ్ కాంప్లెక్స్ భవనాలకు బహిరంగ వేలం నిర్వహించి అద్దెకు ఇవ్వనున్నట్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి ప్రజాజ్యోతికి తెలిపారు. 15 సంవత్సరాల తర్వాత మొదటి మూడు సంవత్సరాలు ఒక్కో భవనానికి రూ.5 వేల చొప్పున, తర్వాత మూడు సంవత్సరాలు రూ.5,500, చివరగా 2024 వరకు రూ.6 వేల చొప్పున అద్దె వసూలు చేసినట్లు ఆయన వివరించారు.బోర్డు ఆదేశాల మేరకు 2024 ఏప్రిల్ 1 నుంచి ఒక్కో భవనానికి నెలకు రూ.8 వేల అద్దె నిర్ణయించినట్లు తెలిపారు. అనంతరం బహిరంగ వేలం నిర్వహించాలని ఆదేశాలు రావడంతో అద్దెదారులకు నోటీసులు జారీ చేశామని చెప్పారు. అద్దె భవనాలను ఖాళీ చేయకపోవడంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గత వారం పోలీస్ బందోబస్తుతో షాపింగ్ కాంప్లెక్స్ భవనాలను సీజ్ చేసినట్లు ప్రిన్సిపల్ శ్రీనివాసరెడ్డి వివరించారు.

## గంజాయి కేసులో ఇద్దరికి మూడేళ్ల కఠిన కారాగార శిక్ష

### 7 కిలోల గంజాయి స్వాధీనం

మొదటిపేజీ తరువాయి



2018 ఫిబ్రవరి 18న పన్నూర్ గ్రామంలోని జేఎన్‌టీయూహెచ్ కళాశాల సమీపంలో గంజాయి విక్రయిస్తున్నారనే సమాచారంతో రామగిరి పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఏ1 జైస్వాల్ మీనా వద్ద 4 కిలోలు, ఏ2 తహేరా బేగం వద్ద 3 కిలోలు.. మొత్తం 7 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. దీని విలువ సుమారు రూ.70 వేలుగా అంచనా వేశారు.ఈ ఘటనపై రామగిరి పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 26/2018గా ఎన్‌డీపీఎస్ చట్టంలోని సెక్షన్ 8(సి), 20(సి) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేశారు. ప్రభుత్వ న్యాయవాది అర్థ కుమార్ సమర్థవంతమైన వాదనలు వినిపించడంతో నేరం రుజువై నిందితులకు శిక్ష పడింది.కేసు దర్యాప్తు, విచారణలో సహకరించిన పోలీసు అధికారులు, సిబ్బందిని రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ అభినందించారు.

## గడి బురుజు స్థలాల్లో అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలి

### మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేసిన బిజెపి నాయకులు

కోరుట్ల,ఆగస్ట్ 19 ప్రజాజ్యోతి

గడి బురుజు స్థలాల్లో అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో బిజెపి నాయకులు బుధవారం మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు చేశారు.



పట్టణంలోని చారిత్రక కట్టడాలైన గడి బురుజుల స్థలాల అన్యాక్రాంతం విషయమై మున్సిపల్ కమీషనర్ ను కలిసి చర్చించి, నిబంధనల ప్రకారం చారిత్రక గడి బురుజుల స్థలాల చుట్టూ 15 ఫీట్ల వరకు ఎటువంటి కట్టడాలు ఉండకూడదని, దానికి విరుద్ధంగా చాలా కట్టడాలు నిర్మించబడ్డాయని కమిషనర్ కు తెలిపారు. గడి బురుజులను ఆనుకొని, కోనేరు పైన కట్టిన అక్రమ ఇళ్ల నిర్మాణాల గురించి ఫోటోలతో సహా ఫిర్యాదు చేశారు. ఇటీవల అక్కడ మైసమ్మ గుడికి సంబంధించిన తాత్కాలిక షెడ్ ను 24 గంటల లోపే ధ్వంసం చేశారని, మరి అక్కడ నిర్మించిన అక్రమ కట్టడాల మీద ఎందుకు చర్యలు తీసుకోవడంలేదని ప్రశ్నించారు. అక్రమ కట్టడాలపై త్వరితగిన చర్యలు తీసుకోని యెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు, 11,వ వార్డ్ కౌన్సిలర్ కస్తూరి లక్ష్మీనారాయణ, ఎండోమెట్ ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ మాడవేణి నరేష్, కౌన్సిలర్లు ఇందూరి తిరుమలవాసు, గుగ్లావత్ శ్రీకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాకల గణేష్, మాజీ కౌన్సిలర్ పెండెం గణేష్, ఉపాధ్యక్షులు నెమూరి విజయ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు బెక్కం అశోక్, నాయకులు పోతుగంటి శ్రీనివాస్, సొరుపాక రమేష్, కలాల సాయిచందు,, గుద్దేటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.



# హరీష్ రావు హౌస్ అరెస్ట్, విగ్రహం తొలగింపును ఖండించిన బీఆర్ఎస్

**ముస్తాబాద్, ఆగస్టు 19(ప్రజా జ్యోతి):**

ముస్తాబాద్: మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు బొంపల్లి సురేందర్ రావు ఆధ్వర్యంలో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ రైతుబంధు అధ్యక్షుడు కల్వకుంట్ల గోపాల్ రావు మాట్లాడుతూ.. టీమ్స్ హాస్పిటల్‌ను సందర్శించేందుకు పిలుపునిచ్చిన మాజీ మంత్రి హరీష్ రావును కోకాపేటలోని ఆయన నివాసంలో హౌస్ అరెస్ట్ చేయడాన్ని ముస్తాబాద్ మండల బీఆర్ఎస్ పార్టీ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.అదేవిధంగా నర్సంపేటలో అర్ధరాత్రి పెద్దిరెడ్డి సుదర్శన్ రెడ్డి విగ్రహాన్ని తొలగించడాన్ని కూడా తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలతో ముందుకు సాగితే ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెబుతారని అన్నారు. అబద్ధపు పునాదులపై అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ వైఖరి, విధానాలను ప్రజలు గమనించాలని కోరారు. ప్రజా వ్యతిరేక విధానాలను విడనాడి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి సారించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, బీఆర్ఎస్ ముస్తాబాద్ మాజీ పట్టణ అధ్యక్షుడు రాచమడుగు సంతోష్ రావు, బీఆర్ఎస్ నాయకులు మెంగాని మనోహర్, మండల యూత్ అధ్యక్షుడు శీలం స్వామి, కోడె శ్రీనివాస్, జాంగిర్, శివ కేశవ ఆలయ చైర్మన్ శేరయ్య, యూత్ నాయకుడు మీడిదొడ్డి యాదగిరి, పల్లె సత్యం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గర్భిణీకి రక్తదానం చేసిన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు

## - వరల్డ్ హ్యూమానిటేరియన్ డే సందర్భంగా సేవా కార్యక్రమం

**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 19, ప్రజాజ్యోతి:**

వరల్డ్ హ్యూమానిటేరియన్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి రంగనాయక ఆధ్వర్యంలో మానవతా సేవా కార్యక్రమం నిర్వహించారు. కమాన్‌పూర్ గ్రామానికి చెందిన నిండు గర్భిణీ పిడుగు రమ్యకు ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా రక్తం అవసరం కావడంతో లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి రంగనాయక అధ్యక్షుడు లయన్ లింగాల తిరుపతిరెడ్డి స్వయంగా రక్తదానం చేశారు.అత్యవసర సమయంలో రక్తదానం ఆపరేషన్ సమయంలో రక్తం అవసరమని తెలుసుకున్న లయన్స్ క్లబ్ సభ్యులు స్పందించి రక్తదానానికి ముందుకు వచ్చారు. ఈ సందర్భంగా లయన్ లింగాల తిరుపతిరెడ్డి రక్తదానం చేసి మానవతా దృక్పథాన్ని చాటారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేయడం ద్వారా ఒక ప్రాణాన్ని కాపాడే అవకాశం ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ తాళ్ల మురళీకృష్ణ, రూరల్ డీసీ కొమ్ము కరుణాకర్, జెడ్‌సీ లయన్ వేల్పుల రమేష్, నల్ల మధుకర్ రెడ్డి, పులిపాక రవీందర్, అనంతుల లక్ష్మణ్, వీరబోయిన శ్రీకాంత్, గణపతి రాజేష్ తదితర లయన్ సభ్యులు పాల్గొన్నారు.




# బదనకల్‌లో రైతులకు ఆరుతడి పంటలపై అవగాహన

**ముస్తాబాద్, ఆగస్టు 19(ప్రజా జ్యోతి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ ఆదేశాల మేరకు ప్రస్తుత పరిస్థితుల్లో ఎల్‌నినో ప్రభావం ఉన్న నేపథ్యంలో బదనకల్ గ్రామంలో రైతులకు నీటి పొదుపు, ఆరుతడి పంటల సాగుపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రైతులు నీటి ఎద్దడిని అధిగమించేందుకు అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించాలని సూచించారు. వరి వంటి అధిక నీటి అవసరమయ్యే పంటలకు ప్రత్యామ్నాయంగా కందులు, ఆముదాలు, పప్పుదినుసులు తదితర ఆరుతడి పంటలను సాగు చేయడం ద్వారా నీటిని ఆదా చేయడంతో పాటు ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చని వివరించారు.గ్రామంలో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించి గడపగడపకు వెళ్లి రైతులకు పంటల సాగు, నీటి పొదుపు, ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ముస్తాబాద్ సర్పంచుల ఫోరం అధ్యక్షులు, బదనకల్ గ్రామ సర్పంచ్ చిగురు నరేష్, గ్రామ కార్యదర్శి నవ్య, వార్డు సభ్యులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.





# తెర్లుమద్ది గ్రామంలో రైతు బజార్‌కు సర్వం సిద్ధం

**ముస్తాబాద్, ఆగస్టు 19 ( ప్రజా జ్యోతి ):**

తెర్లుమద్ది గ్రామ ప్రజలకు నాణ్యమైన, తాజా కూరగాయలు అందుబాటులోకి తీసుకురావడంతో పాటు స్థానిక రైతులకు తమ పంటలను నేరుగా వినియోగదారులకు విక్రయించే అవకాశం కల్పించేందుకు తెర్లుమద్ది గ్రామంలో కూరగాయల రైతు బజార్‌ను ఏర్పాటు చేశారు. రైతు బజార్ అమ్మకాలకు సర్వం సిద్ధంగా ఉందని గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ తెలిపారు.ఇకపై గ్రామంలో కూరగాయలు పండించే రైతులు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా తమ పంటలను నేరుగా ప్రజలకు విక్రయించుకోవచ్చని ఆమె పేర్కొన్నారు. ఉదయం, మధ్యాహ్నం వేళల్లో రైతులు తమ కూరగాయలను రైతు బజార్‌లో విక్రయించుకునే సౌకర్యం కల్పించినట్లు తెలిపారు.రైతులకు మంచి ధర లభించడంతో పాటు ప్రజలకు తాజా కూరగాయలు అందుబాటులోకి వచ్చేలా ఈ సౌకర్యాన్ని ఏర్పాటు చేసిన సర్పంచ్ దుర్గమ్మతో పాటు పాలకవర్గ సభ్యులను గ్రామ ప్రజలు అభినందించారు. రైతులు, ప్రజలు రైతు బజార్‌ను సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.




# అభాగ్యురాలి కుటుంబానికి అండగా నిలిచి మానవత్వం చాటుకున్న అనంతారం గ్రామస్తులు

**ఇల్లంతకుంట ఆగస్టు 19(ప్రజా జ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలోని అనంతారం గ్రామంలో రెక్కడితే గానీ డొక్కాడని పేదరిక కుటుంబం. నాయి బ్రాహ్మణ కులానికి చెందిన బత్తిని తిరుపతి లలిత లు భార్యభర్తలు భార్య లలిత కడుపులో గడ్డలు ఏర్పడి అనారోగ్యం పాలై మంచానికి పరిమితం అయ్యింది .ఆసుపత్రి కి వెల్లె స్తోమత లేకపోవడం తో గ్రామస్తులు ఏకమై మానవత్వం తో తమకు తోచిన సహాయం తలో చేయి వేసి తొంబై వేల రూపాయలు బాధిత కుటుంబానికి గ్రామ పంచాయతీ ఆవరణలో బుధవారం రోజు అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి సహకరించిన తమ గ్రామ ప్రజలకు గ్రామ సర్పంచ్ వొల్లాల రజిత వెంకటేష్ లు ప్రత్యేక అభినందనలు తెలియజేసారు.బాధిత కుటుంబం విరాళాలు అందజేసిన వారికీ ఋణపడి ఉంటామని బావోద్వేగానికి గురి అయి ధన్యవాదములు తెలిపారు.ఈ కార్యక్రమం లో మాజి సర్పంచ్ లు బొల్లం వెంకటేశం, చల్ల నారాయణ, ఫిషరీష్ జిల్లా చైర్మన్ చొప్పరి రామచంద్రం, గ్రామ ఉప సర్పంచ్ కదం జయంత్,గ్రామ వార్డ్ సభ్యులు, వొల్లాల రవీందర్, యాదవ సంఘం ప్రెసిడెంట్ మల్యాల మల్లేశం,ఆకుల శ్రీను,గరిగే లక్ష్మన్,బడుగు లింగం, టెంట్ రాములు, చొక్కారెడ్డి,వికృతి రవీందర్, డి. శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# కొనరావుపేటలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ..

**కొనరావుపేట, ఆగస్టు.19(ప్రజా జ్యోతి)**

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా ఫోటోగ్రాఫర్లు కలిసి జెండా ఆవిష్కరించారు. కోనరావుపేట మండల కేంద్రంలో ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ మండల అధ్యక్షులు సుధగొని సాయికుమార్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుధగోని సాయి కుమార్ జెండా ఆవిష్కరించి ప్రపంచ ఫోటోగ్రఫీ మార్గదర్శకుడైన లూయిస్ డాగురె జయంతిని ఘనంగా నిర్వహించి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాయికుమార్ మాట్లాడుతూ. ఉదయం నుండి రాత్రి అనక ఎండనకా వాననక ప్రతి వేడుకను ప్రతి చారిత్రక ఘట్టాన్ని ప్రజల కళ్ళ ముందు నిలిపే ఫోటోగ్రాఫర్ల సేవలను కొనియాడారు. సమాజంలో ప్రతి ఒక్కరి జీవితంలో మధుర జ్ఞాపకాలను శాశ్వతం చే సే ఏకైక కళాకారుల ఫోటోగ్రాఫర్లే అని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సుంకేటి అశోక్ ,రమేష్, కిరణ్, శ్రీనివాస్, నవీన్, రాజు, రాజేష్ ,మదన్, అనిల్, ప్రశాంత్ ,శేఖర్ ,సత్యం, మహేష్ ,మహిళా ఫోటోగ్రాఫర్లు స్వప్న ,శ్రావణి, పాల్గొన్నారు.



# గుడాటి పల్లెలో ఘనంగా హరితహారం కార్యక్రమం

## - సర్పంచ్ అనూష ఆధ్వర్యంలో మొక్కలు నాటడం

**శంకరపట్నం, ఆగస్టు19 (ప్రజా జ్యోతి)**

కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో గుడాటిపల్లి గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమంలో భాగంగా గుడాటి పల్లె గ్రామంలో సర్పంచ్ అనూష ఆధ్వర్యంలో భారీగా మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు.గ్రామ పంచాయతీ ఆవరణలో జరిగిన ఈ కార్యక్రమానికి సర్పంచ్ అనూష ముఖ్య అతిథిగా హాజరై మొక్క నాటి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ఉప సర్పంచ్ మాట్లాడుతూ పచ్చదనం ఉంటేనే మనకు ఆరోగ్యం, వర్షాలు. రాబోయే తరాల కోసం మనం ఈరోజు మొక్కలు నాటాలి. ప్రతి ఇంటి ముందు, ప్రతి పొలం గట్టున కనీసం 2 మొక్కలు నాటాలని అందరినీ కోరుతున్నాను అని పిలుపునిచ్చారు.గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడి, పంచాయతీ కార్యాలయం, రోడ్ల వెంట వేప, నిమ్మ, మర్రి, రావి, వంటి నీడనిచ్చే మొక్కలు నాటారు. సర్పంచ్ తో పాటు ఉప సర్పంచ్ సింగిరెడ్డి సుభాష్ రెడ్డి, వార్డు సభ్యులు అధికారులు, ఆశా వర్కర్లు, అంగన్వాడి టీచరూ యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని మొక్కలు నాటారు.నాటిన ప్రతి మొక్కను కాపాడే బాధ్యత కూడా మనదే. వాటికి నీళ్లు పోసి పెంచాల్సిన బాధ్యత గ్రామ ప్రజలందరిపై ఉంది అని సర్పంచ్ అన్నారు.



# మహిళా భద్రతపై విద్యాసంస్థల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు




**ముస్తాబాద్, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):**

రాజన్న సిరిసిల్ల జిల్లా: మహిళా భద్రతపై విద్యార్థులు, మహిళలకు అవగాహన కల్పించేందుకు విద్యాసంస్థలు, పని ప్రదేశాల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా షీ టీమ్ తెలిపింది. జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే సూచనల మేరకు షీ టీమ్ బృందం ప్రతిరోజూ వివిధ విద్యాసంస్థలు, మహిళలు పనిచేసే ప్రదేశాలను సందర్శిస్తూ గుడ్ టచ్‌బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, పోక్సో చట్టం, సైబర్ క్రైమ్, 1930, అత్యవసర సేవల కోసం 112, టీ–సేఫ్, షీ టీమ్ సేవలు, మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తోంది.ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం ముస్తాబాద్ మండలం పోతుగల్ గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్, ఎంపీపీ ఎస్ పాఠశాలలతో పాటు బంధనకల్ గ్రామంలోని జెడ్పీహెచ్‌ఎస్, ఎంపీపీ ఎస్ పాఠశాలలను షీ టీమ్ బృందం సందర్శించింది. ఈ సందర్భంగా విద్యార్థులకు మహిళా భద్రత, వ్యక్తిగత రక్షణ, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

ఎవరైనా వేధింపులకు గురైతే నిర్భయంగా షీ టీమ్ నంబర్ 87126 56425కు ఫిర్యాదు చేయాలని సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచడంతో పాటు, నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సోషల్ మీడియాలో అపరిచిత



వ్యక్తులకు స్పందించవద్దని, గుర్తుతెలియని వ్యక్తులతో వ్యక్తిగత సమాచారం, ఫోటోలు, ఇతర వివరాలను పంచుకోవద్దని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల, రవి, సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్‌తో పాటు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# వేములవాడలో అక్రమ సంబంధంతో పట్టుబడిన జానపద కళాకారులు

**వేములవాడ,ఆగస్టు,19:ప్రజాజ్యోతి.**



వేములవాడ అర్బన్ లోని నంది కమాన్ వద్ద గల ఓ కుల సంఘ భవన్‌లో మంగళవారం ఉదయం తీవ్ర కలకలం రేగింది. ప్రముఖ జానపద పాటల కళాకారులుగా పేరుపొందిన ఇద్దరు వ్యక్తులు అక్రమ సంబంధం నడుపుతున్నారనే ఆరోపణలతో రెడ్ హైండెడ్ గా చిక్కుకున్నారు. సమాచారం అందుకున్న సదరు వ్యక్తి భార్య అక్కడికి చేరుకుని, వారిద్దరినీ నిలదీసింది. వివాహేతర సంబంధంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ స్థానికుల ఎదుట ఆందోళన చేపట్టింది. మాకు పెండ్లి అయిఏడుసంవత్సరాలు అయింది.నాభర్తకుతాగుడు,చెడు అలవాట్లు లేవు . ఈ అమ్మాయికి బ్రేకప్ అయితే నేనే దగ్గర ఉండి ఓదార్చాను నా పక్కనే ఉంటూ నన్నేమోసం చేస్తుందని అనుకోలేదు నాకు కండ్ల ముందే ఉండేది మంచి అమ్మాయిఅనుకున్నాను కానీ మెసేజ్లు చూసి కంగు తిన్నాను ఈ విషయంలో ఒకసారి నా కొ డుకుతో కలిసి సూసైడ్ చేసుకో వాలని కూడా అనుకున్నాను నా భర్తమంచోడేకానీఅమ్మాయి మీద పడితే అతడు మాత్రంఏం చేస్తాడు? ఇలాంటి అమ్మాయిలను ఫోక్ సాంగ్స్ పరిశ్రమలోకి నిషేధం వి ధించాలని అన్నారు తనకున్యాయం చేయాలని కోరుతూ బాధితురాలు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. బాధితురాలి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించేందుకు సిద్ధమవుతున్నారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



# ఆలయ ఆవు విక్రయంపై కఠిన చర్యలు తీసుకోవాలి

## - హిందూధర్మ రక్షణ వేదిక డిమాండ్

**పెద్దపల్లి ప్రతినిధి ఆగస్టు 19 ప్రజాజ్యోతి:**

పెద్దపల్లి మండలం పాలితం గ్రామంలోని శివాలయానికి భక్తులు దానంగా సమర్పించిన ఆవును అక్రమంగా విక్రయించిన ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని హిందూ ధర్మ రక్షణ, హిందూ వేదిక ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఈ మేరకు పాలితం గ్రామంలో ధర్మ పరిరక్షణ కార్యక్రమాన్ని నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా హిందూ వేదిక నాయకుడు ఈర్ల శంకర్ మాట్లాడుతూ.. ఆలయానికి చెందిన పవిత్రమైన ఆస్తులను, గోవులను అక్రమంగా విక్రయించడం భక్తుల ఆధ్యాత్మిక భావాలు, విశ్వాసాలను దెబ్బతీయడమేనని అన్నారు. ఆలయానికి దానంగా సమర్పించిన ఆవు విక్రయానికి సంబంధించి పూర్తి స్థాయిలో విచారణ చేపట్టి, విక్రయించిన వారితో పాటు కొనుగోలు చేసిన వారిపై కూడా చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు.

**అధికార యంత్రాంగం వెంటనే స్పందించాలి**

దేవాదాయ శాఖ అధికారులు, పోలీసులు వెంటనే ఈ వ్యవహారంపై దృష్టి సారించి బాధ్యులను గుర్తించాలని నాయకులు కోరారు. ఆలయ ఆస్తుల పరిరక్షణలో నిర్లక్ష్యం వహించకుండా, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమస్యపై అధికారులు స్పందించకపోతే ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గుడ్ల సతీష్, మంజ రాజేంద్రప్రసాద్, వేల్పుల చందన్, గాదాసి సతీష్, మధుకర్, సిందే శివసాయి, సబ్బు మల్లయ్య, మెడగొని శివయ్య గౌడ్, బండి రాజశేఖర్, పూదరి హరీష్, అజయ్, కందుల రమేష్, పోగుల రాజు, రామగిరి అఖిల్, నవీన్, ముక్కెర వేణు, విజయ్, వెలిచాల నితిన్, రాజ్ కుమార్, అజయ్, సదయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ముగింపు

## - ఇంటర్ సిలబస్‌లో మార్పులపై అధ్యాపకులకు అవగాహన




**పెద్దపల్లి ప్రతినిధి, ఆగస్టు 19, ప్రజాజ్యోతి:**

ఇంటర్మీడియట్ విద్యా మండలి హైదరాబాద్ ఆదేశాల మేరకు పెద్దపల్లిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలురలో నిర్వహించిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్ ముగింపు సమావేశం బుధవారం జరిగింది. ఇంటర్మీడియట్ సిలబస్‌లో చోటుచేసుకున్న మార్పులు, నూతన బోధనా విధానాలపై అధ్యాపకులకు అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**మూడు విడతల్లో శిక్షణ**

ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రామ్‌ను మూడు విడతల్లో నిర్వహించారు. మొదటి విడతలో ఆగస్టు 6, 7 తేదీల్లో బోటనీ, హిందీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్ సబ్జెక్టులపై శిక్షణ ఇచ్చారు. రెండో విడతలో ఆగస్టు 12, 13 తేదీల్లో మ్యాథ్స్, పొలిటికల్ సైన్స్, తెలుగు సబ్జెక్టులపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.మూడో విడతలో ఆగస్టు 18, 19 తేదీల్లో కామర్స్, జువాలజీ సబ్జెక్టులపై శిక్షణ నిర్వహించారు. మొత్తం 28 మంది అధ్యాపకులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు.

**బోధనా ప్రమాణాల మెరుగుదలకు శిక్షణ**

ఇంటర్మీడియట్ విద్యలో చోటుచేసుకున్న సిలబస్ మార్పులను అధ్యాపకులు అవగాహన చేసుకుని, వాటిని విద్యార్థులకు సమర్థవంతంగా బోధించేలా శిక్షణ కార్యక్రమాన్ని రూపొందించినట్లు నిర్వాహకులు తెలిపారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను మెరుగుపరిచేలా నూతన బోధనా పద్ధతులను అధ్యాపకులు వినియోగించుకోవాలని సూచించారు.ముగింపు సమావేశానికి జిల్లా ఇంటర్మీడియట్ విద్యాధికారి శ్రీమతి డి. కల్పన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. కోర్స్ డైరెక్టర్ శ్రీ జి. రవీందర్ రెడ్డి, జిల్లా అకడమిక్ మానిటరింగ్ అధికారి (ణూమీ) శంకరయ్య, రాయికల్ ప్రిన్సిపాల్ శ్రీమతి ఎస్. నిర్మల, జగిత్యాల బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ డి. నాగభూషణం తదితరులు పాల్గొన్నారు.

# 4వ వార్డులో మొక్కల పంపిణీ కార్యక్రమం

**చొప్పదండి, ఆగస్టు 19( ప్రజాజ్యోతి):**

చొప్పదండి పట్టణంలోని 4వ వార్డులో బుధవారం మొక్కల పంపిణీ కార్యక్రమం వార్డు కౌన్సిలర్ కనుమల్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ వడ్లూరి సరిత, వైస్ చైర్ పర్సన్ పెరుమాండ్ల మానస హాజరై మొక్కలను పంపిణీ చేశారు.అలాగే మండల కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షుడు గుర్రం సుజిత్ రెడ్డి కార్యక్రమంలో పాల్గొని మొక్కల పంపిణీలో భాగస్వాములయ్యారు. వక్తలు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు బండారి అఖిల్ గౌడ్ , ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివాని,వార్డు ప్రజలు పాల్గొన్నారు.



# ఫోటోగ్రఫీ డే సందర్భంగా జెండా ఆవిష్కరణ.. ఫోటో అంటే సజీవ సాక్ష్యం.. మధుర జ్ఞాపకం.....

**ఎల్లారెడ్డిపేట ఆగస్టు 19 ప్రజా జ్యోతి**

ఎల్లారెడ్డిపేట మండలకేంద్రంలో బుధవారం రోజున జరిగిన కార్యక్రమంలో ఫోటో అంటే సజీవ సాక్ష్యం. గడిచిపోయిన కాలాన్ని తిరిగి తీసుకురాలేము. కానీ అకాలపు మధుర జ్ఞాపకాలను ఒక ఫోటోలో భద్రపరచుకోవచ్చు. భవిష్యత్ తరాలకు ఒక తీయని జ్ఞాపకంగా మిగులుతుంది.ఫోటోలు తీస్తుంటే కొన్ని ఫోటోలు అప్పటి స్థితిని ఉట్టిపడేలా తీయడం నాకు ఒక తీపి అనుభూతిలాగా మిగులుతుంది.

**-కళా కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో**

వరల్డ్ ఫోటోగ్రఫీ డే సందర్భంగా ఫొటోగ్రాఫర్లు కలిసి జెండా ఆవిష్కరణ చేశారు.. ఎల్లారెడ్డిపేట మండల కళా కెమెరా క్లబ్ మండల అధ్యక్షులు మహమ్మద్ అజీముద్దీన్ ఆధ్వర్యంలో 19-08-2026 వరల్డ్ ఫోటోగ్రఫీ187వ వార్షికోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని లాస్య ఫోటో స్టూడియో ముందు తెలంగాణ రాష్ట్ర ఫోటో, వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం కార్యదర్శి ముత్యాల ప్రభాకర్ రెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు.అనంతరం సీనియర్ ఫోటోగ్రాఫర్లను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి పిలుపుమేరకు జెండా ఆవిష్కరణ జరపడం జరిగిందని పేర్కొన్నారు. మరియు ఎల్లారెడ్డిపేటలోని డే కేర్ సెంటర్ లో వృద్ధులకు పండ్ల పంపిణీ చేసిన అధ్యక్షులు మరియు సభ్యులు ఈ కార్యక్రమంలో రాష్ట్రస్థాయి నాయకులు ముత్యాల ప్రభాకర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు

**పెంజర్ల తిరుపతి యాదవ్,**

మండల నాయకులు వీణ ఫక్రోద్దీన్, వీకుబేర స్వామి, వీణ షాదుల్, చీ శ్రీధర్, చాడ శేఖర్ రెడ్డి , ౹ా శంకర్, బంటి, హరీష్, రాజు, మరోజు నరసింహ చారి, శివ, శ్రీధర్, రమేష్ చందు చరణ్ తదితరులు పాల్గొన్నారు.





# అక్రమ నిర్మాణాలపై ఉక్కు పాదం,చైర్మన్ పుల్కం రాజు

**వేములవాడ,ఆగస్టు,19:ప్రజాజ్యోతి.**

వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు గత మున్సిపల్ పాలకవర్గం, అక్రమ నిర్మాణాలపై కీలక వ్యాఖ్యలు చేశారు.గత ప్రభుత్వంలో పనిచేసిన అనుభవంతో ప్రస్తుత పాలకవర్గానికి అమూల్యమైన సలహాలు, సూచనలు ఇస్తారని భావిస్తే, పాలకవర్గంపై లేనిపోని నిందలు వేస్తూ కాలయాపన చేస్తున్నారని ఆయన విమర్శించారు. ఇటువంటి అసత్య ప్రచారాల వల్ల సదరు నాయకులు ప్రజల ముందు చులకన అవుతున్నారని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో ఐదేళ్ల కాలంలో జరిగిన అక్రమ కట్టడాలు, ఇచ్చిన అనుమతుల వివరాలను పూర్తి స్థాయిలో బయటకు తీసి ప్రజల ముందు ఉంచుతామని ఆయన స్పష్టం చేశారు. గత కొద్దిరోజులుగా ప్రస్తుత పాలకవర్గంపై 9వ వార్డు కౌన్సిలర్ చేస్తున్న అసత్య ప్రచారాలను చైర్మన్ తీవ్రంగా ఖండించారు. జగిత్యాల బస్టాండ్ ప్రాంతంలో ఒక నిర్మాణదారునికి మున్సిపాలిటీ నుంచి అనుమతి ఒకచోట ఇస్తే, అతను మరొక చోట నిబంధనలకు విరుద్ధంగా ఇల్లు నిర్మించారని తెలిపారు.ఫిర్యాదు రాగానే వెంటనే స్పందించి నోటీసులు జారీ చేశామని, అంతేకాకుండా ఈ నెల 3వ తేదీన ఆ నిర్మాణ అనుమతిని కూడా రద్దు చేయడం జరిగిందని విలేకరులకు వివరించారు.కొంతమంది ఈ అనుమతుల రద్దు తమ వల్లే జరిగిందంటూ గొప్పలు చెప్పుకోవడం హాస్యాస్పదంగా ఉందన్నారు.అక్రమ నిర్మాణాలకు పర్మిషన్లు ఇవ్వడంలో తమ పాలకవర్గం ఎలాంటి లోపాయికారీ ఒప్పందాలు చేసుకోలేదని పుల్కం రాజు స్పష్టం చేశారు. గత పాలకవర్గంలో పనిచేసిన వారే ఇటువంటి ఒప్పందాలు చేసుకుని, ఆమ్యామ్యాలకు అలవాటు పడి ఉండవచ్చని చమత్కరించారు. తమకుఅలాంటి ఆమ్యామ్యాలు అలవాటు లేదని, పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం మాత్రమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. 11వ వార్డులో జరుగుతున్న అక్రమ కట్టడాలను ప్రభుత్వ నిబంధనల ప్రకారమే మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారనివెల్లడించారు.కొందరు వ్యక్తులు కేవలం వ్యక్తిగత సానుభూతి పొందేందుకే స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్‌పై అనుచిత వ్యాఖ్యలతో విమర్శలు చేస్తున్నారని పుల్కం రాజు మండిపడ్డారు. తమ నేతపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని హెచ్చరించారు. వేములవాడ పట్టణంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులే అక్రమ కట్టడాలు జరుగుతున్నాయని జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ ఫిర్యాదుల ఆధారంగానే అధికారులు పట్టణంలోని అక్రమ నిర్మాణాలపై చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. అలాంటప్పుడు ఒక నిర్మాణదారుడు స్థానిక ఎమ్మెల్యే వల్ల తమకు ప్రాణభయం ఉందని మాట్లాడటం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు.ఈ అక్రమ నిర్మాణాల కుట్ర వెనుక ఎవరి హస్తం ఉందో వేములవాడ పట్టణ ప్రజలందరికీ బాగా తెలుసని చైర్మన్ వ్యాఖ్యానిం చారు. గత ఐదేళ్ల మున్సిపల్ పాలనలో అనేక అక్రమ కట్ట డాలుజరిగాయని, ఆవ్యవహారాలన్నింటినీ త్వరలోనే పూర్తి ఆధారాలతో సహా బయటకు తీస్తామని స్పష్టం చేశారు. ప్రతిపక్ష కౌన్సిలర్లు చెప్పే మాటలను నమ్మే పరిస్థితిలో వేములవాడ ప్రజలు లేరని, వారి ప్రవర్తన చూస్తుంటే దొంగే దొంగ అన్నట్లుగా ఉందని విమర్శించారు. వేములవాడ పట్టణాన్ని తమ సొంత కుటుంబంగా భావిస్తూ, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూస్తున్నామని పుల్కం రాజు తెలిపారు. స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పూర్తి సహకారంతో పట్టణ సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. పట్టణంలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకే కొందరు ప్రస్తుత పాలకవర్గంపై దుష్ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తమ పాలకవర్గం ఎలాంటి అవినీతి, అక్రమాలకు తావులేకుండా పూర్తి పారదర్శకమైన పాలనను ప్రజలకు అందిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాల కూల్చివేతలు కేవలం ప్రభుత్వ నిబంధనలకు లోబడి, చట్టప్రకారమే జరుగుతున్నాయని ఆయన స్పష్టం చేశారు.

# కమ్మరిఖాన్‌పేటలో ఉచిత చెస్ట్ ఎక్స్‌రే పరీక్షలు

**ధర్మారం,ఆగస్టు19(ప్రజా జ్యోతి):**

కమ్మరిఖాన్‌పేట గ్రామంలో ప్రభుత్వ ఆసుపత్రి,మేడారం ఆధ్వర్యంలో బుధవారం ఉచిత చెస్ట్ ఎక్స్‌రే పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించారు. 14 సంవత్సరాలు పైబడిన గ్రామ ప్రజలకు ఈ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు.ముఖ్యంగా దగ్గు,జలుబు,ఆస్తమా,బీపీ, షుగర్ తదితర ఆరోగ్య సమస్యలు ఉన్నవారు పరీక్షలు చేయించుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఇరుగురాల మహేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు ఉచితంగా నిర్వహిస్తున్న వైద్య పరీక్షలను సద్వినియోగం చేసుకోవాలని, ఆరోగ్యంపై ప్రతి ఒక్కరూ శ్రద్ధ వహించాలని సూచించారు. కార్య క్రమంలో సూపర్‌వైజర్,పల్లె దవాఖాన సిబ్బంది,ఎంఎల్‌హెచ్‌పీ, ఏఎన్‌ఎం,టెక్నీషియన్, ఆశా వర్కర్లు పాల్గొని పరీక్షలు నిర్వహించారు.గ్రామ ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# ఇల్లంతకుంట లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

**ఇల్లంతకుంట ఆగస్టు19(ప్రజా జ్యోతి)**



వెయ్యి మాటలు చెప్పలేని భావాన్ని ఫోటో చెపుతుందని ప్రతి ఫోటో వెనక ఫోటో గ్రాఫర్ కృషి, శ్రమ ఎంతో ఉంటుందని ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవము పురస్కరించుకొని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో మండల ఫోటో వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు గూడ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటో పితామహుడు లూయిస్ డాగోరే చిత్రపటానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి నివాళు లర్పించారు. అనంతరం మాట్లాడుతూ నేటి కెమెరాను కనుగొని 187 సంవత్సరాలు అవుతుంది. ఒక ఫోటో పది వేల భావాలను, అసంఖ్యాక జ్ఞాపకాలను పదిలం చేస్తుందనీ. ఫోటోగ్రఫీ అనేది కేవలం ఒక కళ కాదు, అది కాలంతో కరిగిపోని ఓ అద్భుతమైన క్షణం. మనుషుల మధ్య సంబంధాలు, జ్ఞాపకాలు, వింతలు, విశేషాలు ఇలా ప్రతి ఒక్క విషయాన్ని దృశ్యరూపంలో బంధించి మన ముందుకు తీసుకొస్తుందనీ.19వ శతాబ్దంలో మొదలైన ఈ అద్భుతమైన కళ, నేటి డిజిటల్ యుగంలో మరింత పురోగతి సాధించింది. ఈ అద్భుతమైన కళ వెనుక ఉన్న కృషి, శాస్త్రం, చరిత్రను గుర్తుచేసుకోవడానికి, అలాగే ఈ కళను నమ్ముకుని జీవనం సాగిస్తున్న ఫోటోగ్రాఫర్లను ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం ఆగస్టు 19న ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం జరుపుకుంటున్నాం.అని అన్నారు ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం వేడుకలు 1839లో ఫ్రాన్స్‌లో ప్రారంభమయ్యాయి. అదే సంవత్సరం జోసెఫ్ నైస్ ఫోర్ , లూయిస్ డాగ్యురే అనే ఇద్దరు ఫ్రెంచ్ శాస్త్రవేత్తలు “డాగ్యురోటైప్” అనే ఒక ఫోటోగ్రఫీ ప్రక్రియను కనుగొన్నారు. దీని తర్వాత, 1839 ఆగస్టు 19న ఫ్రాన్స్ ప్రభుత్వం ఈ ఆవిష్కరణను ప్రపంచానికి ప్రకటించి, దానికి పేటెంట్ హక్కులు కల్పించింది. ఈ చారిత్రక రోజుకు గుర్తుగా, ప్రతి సంవత్సరం ఆగస్టు 19న ఈ దినోత్సవాన్ని జరుపుకోవడం ఆనవాయితీగా మారిందనీ. అన్నారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు మఠం వెంకటేశం, ఉపాధ్యక్షుడు రేగుల రవి, మఠం తిరుపతి, రేగుల కృష్ణ, గొర్రె రాము,మామిడి కమలాకర్, పిట్టల యాదగిరి, జేరిపోతుల దాస్, నరేష్, కన్నా, రాకేష్, తదితరులు పాల్గొన్నారు..

# సమాజాన్ని జాగృతం చేసేవారె జర్నలిస్ట్

## - ఎస్ ఆర్ ఆర్ కళాశాల - వైస్ ప్రిన్సిపాల్ టి . రాజయ్య

కరీంనగర్ టౌన్ ఆగస్టు 19( ప్రజా జ్యోతి )

శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల కరీంనగర్‌లో 28వ బ్యాచ్ జర్నలిజం సర్టిఫికెట్ కోర్సు వీడ్కోలు కార్యక్రమం, సర్టిఫికెట్ల ప్రదానోత్సవం ఘనంగా నిర్వహించారు.లి కళాశాల వైస్ ప్రిన్సిపాల్ శ్రీ టి. రాజయ్య కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడుతూ.. జర్నలిజం నిస్వార్థమైన వృత్తి అని, జర్నలిస్టులు ఎంతో నిబద్ధతతో విధులు నిర్వహించాలని సూచించారు. జర్నలిస్టులకు భాషపై మంచి పట్టు, విస్తృతమైన భాషా పరిజ్ఞానం ఎంతో అవసరమని అన్నారు.

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీనియర్ జర్నలిస్ట్ కొయ్యడ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. జర్నలిజం లాభాపేక్షతో చేసే వృత్తి కాదని అన్నారు. మానవత్వంతో వ్యవహరిస్తూ, నిరంతరం కొత్త విషయాలను నేర్చుకుంటూ, తనను తాను అభివృద్ధి చేసుకునే జర్నలిస్టే ఈ రంగంలో నిలదొక్కుకోగలడని పేర్కొన్నారు.

కళాశాల ఐక్యూఏసీ ఇన్‌చార్జి డా. హర్జ్యోత్ కౌర్ మాట్లాడుతూ.. ఆదర్శవంతమైన జర్నలిస్టుల వల్ల సమాజం, దేశం అభివృద్ధి చెందుతాయని అన్నారు.



తెలుగు విభాగాధిపతి, జర్నలిజం సర్టిఫికెట్ కోర్సు కోఆర్డినేటర్ డా. బూర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ.. జర్నలిజం సర్టిఫికెట్ కోర్సు ద్వారా విద్యార్థుల్లో భాషా పరిజ్ఞానం, రచనా నైపుణ్యాలను పెంపొందిస్తున్నామని తెలిపారు. జర్నలిస్టులకు భాషపై నైపుణ్యం అత్యంత కీలకమని అన్నారు.

అనంతరం ముఖ్య అతిథి, వైస్ ప్రిన్సిపాల్‌ల చేతుల మీదుగా కోర్సు పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు.

ఈ కార్యక్రమంలో తెలుగు విభాగ అధ్యాపకులు బూర్ల వేంకటేశ్వర్లు, డా. డి. ప్రకాష్, డా. పాత అశోక్, డా. పి. చైతన్య, డా. టి. భోజన్న, పి. శంకర్‌తో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీ జెండాను ఆవిష్కరించిన కంటేశ్వర్

# ధర్మారంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు

ధర్మారం, ఆగస్టు 19 (ప్రజా జ్యోతి):

187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ధర్మారం మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఘనంగా జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.మొదటగాఫోటోగ్రాఫర్లు ఫోటో కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఫోటోగ్రఫీ రంగానికి ఆయన చేసిన విశేష కృషిని ఈ సందర్భంగా సభ్యులు స్మరించుకున్నారు.తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.కె. హుస్సేన్,ప్రధాన కార్యదర్శి లాడే,రవి(సిరి) ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు పోగుల విజయకుమార్,ప్రధాన కార్యదర్శి ఇర్ఫాన్ ల సూచనల మేరకు తెలంగాణ రాష్ట్ర ఫోటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రత్యేకంగా రూపొందించిన జెండాను యూనియన్ అధ్యక్షులు గొల్లశెట్టి కంటేశ్వర్,సంఘం సభ్యులతో కలిసి జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు.జెండా ఆవిష్కరణ అనంతరం తెలంగాణ రాష్ట్ర గీతం జయ జయహే తెలంగాణ జననీ జయకేతనంను ఆలపించారు.అనంతరం కేకు కట్ చేసి స్వీట్లు తినిపించుకుంటూ ఒకరినొకరు ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.సంఘం సభ్యులు జెండాతో క్రమశిక్షణతో ర్యాలీలో పాల్గొని "ఫోటోగ్రాఫర్ల ఐక్యత వర్ధిల్లాలి", "జై ఫోటోగ్రాఫర్", "జై జై ఫోటోగ్రాఫర్" అంటూ నినాదాలు చేశారు.ఈ సందర్భంగా "సంఘం కోసం మనం మన కోసం సంఘం" అనే నినాదంతో ఫోటోగ్రాఫర్ల ఐక్యత, సంక్షేమం కోసం సంఘటితంగా





పనిచేయాలని సభ్యులు ప్రతిజ్ఞ చేశారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన జెండా ఆవిష్కరణ,కార్యక్రమం ఉత్సాహంగా సాగింది. కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పెద్దపల్లి ఎక్సైజ్ స్టేషన్‌లో జప్తు చేసిన వాహనాల బహిరంగ వేలం

## - ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు

పెద్దపల్లి, ప్రతినిధి ఆగస్టు - 19 ప్రజాజ్యోతి:

పెద్దపల్లి ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ చేయబడి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జప్తు చేయబడిన (05) వాహనాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ వాహనాలు 46(2) ౹.వా. ఎక్సైజ్ చట్టం, 1968 , 13(2) సెక్షన్ ౹.వా. ప్రొహిబిషన్ యాక్ట్, 1995 ప్రకారం ప్రభుత్వానికి జప్తు చేయబడ్డాయని, జతీ.చీశీ.322/2018/ఇూజూ/ూ×, తేది 12.08.2026, జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి, పెద్దపల్లి ఆదేశాల మేరకు ఆగస్టు 20వ తేదీన ఉదయం 11:00 గంటలకు బండారికుంటలోని ప్రొహిబిషన్ & ఎక్సైజ్ స్టేషన్ వద్ద బహిరంగ వేలం నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు ఆగస్టు 20వ తేదీన ఉదయం 9:00 గంటల నుండి 10:00 గంటల వరకు ధరావత్తు (ఋఘతీఅవర్ వీశీఅవఎ ణవజూశీంట్) సొమ్మును డిపాజిట్ చేసి, రసీదు తీసుకోవాలని, ఉదయం 11:00 గంటలకు జిల్లా ప్రొహిబిషన్ & ఎక్సైజ్ అధికారి, పెద్దపల్లి సమక్షంలో వేలం ప్రక్రియ నిర్వహించబడుతుందని తెలిపారు.మరిన్ని వివరాల కోసం ఆసక్తి గల వారు కార్యాలయ పని వేళల్లో పెద్దపల్లిలోని మద్య నిషేధ (ఆబ్కారీ) ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సంప్రదించవచ్చని ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ సంఘం ఎన్నికలలో జాయింట్ సెక్రటరీగా డి. శ్రీనాథ్ రాజ్

గంభీరావుపేట ఆగస్టు 19 (ప్రజా జ్యోతి);

రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ సంఘం ఎన్నికలు మంగళవారం నిర్వహించగా గంభీరావుపేట పోలీస్ స్టేషన్ కి చెందిన పోలీస్ కానిస్టేబుల్ డి. శ్రీనాథ్ రాజ్ "జాయింట్ సెక్రటరీ" గా ఎన్నికైనందుకు బుధవారం గంభీరావుపేట ఎస్సై సిహెచ్. శ్రీకాంత్ మరియు పోలీస్ సిబ్బంది శాలువాతో శ్రీనాథ్ ను ఘనంగా సత్కరించారు. ఇట్టి కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# భూముల రీసర్వే వేగవంతంగా పూర్తి చేయాలి

## - సర్వే పూర్తయిన గ్రామాలకు సంబంధించిన రికార్డులు సమర్పించాలి

## - జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

## - భూముల రీ సర్వే, నక్ష సర్వే పై వివిధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష



రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఆగస్టు - 18( ప్రజాజ్యోతి)

రాజన్న సిరిసిల్ల జిల్లాలో భూముల రీసర్వే ప్రక్రియ వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు.భూముల రీసర్వే ప్రక్రియ వేగవంతం చేయడం, సర్వే పూర్తయిన గ్రామాలకు సంబంధించిన రికార్డులు సమర్పించడం, నక్ష సర్వే తదితర అంశాలపై జిల్లా కలెక్టర్.. అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో చేపట్టిన భూముల రీసర్వేలో భాగంగా ఇప్పటి వరకు గంభీరావుపేట మండలం శ్రీనివాసపురం, కోనరావుపేట మండలం లచ్చపేట, వేములవాడ మండలం చంద్రగిరి, చందుర్తి మండలం అనంతపల్లి గ్రామాల్లో చేపట్టిన సర్వే పూర్తయిందని అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. సర్వే పూర్తయిన గ్రామాలకు సంబంధించిన రికార్డులు సమర్పించాలని, అలాగే మిగతా గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ వేగవంతం చేసేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్ళాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. భూముల వివరాలను క్షేత్ర స్థాయిలో పక్కాగా సేకరించాలని, రోజూ వారీగా లక్ష్యం నిర్దేశించుకుని, లక్ష్యం ప్రకారం భూముల రీసర్వే ప్రక్రియ పూర్తి పారదర్శకతతో చేపట్టాలని అన్నారు. అలాగే వేములవాడలో నక్ష సర్వే గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు శ్రీధర్ బాబు, కె.ఎస్.బి. కుమారి, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

# పత్తిపాకలో ఊటకుంట పనుల పరిశీలన

**ధర్మారం,ఆగస్టు 19(ప్రజా జ్యోతి):**

ఎల్-నినో ప్రభావంతో భవిష్యత్తులో ఎదురయ్యే నీటి ఎద్దడిని తట్టుకునేందుకు ప్రతి రైతు తమ పొలాల్లో ఊటకుంటలు, పంటకుంటలు నిర్మించుకోవాలని అసిస్టెంట్ డీఆర్డీవో మల్లేష్,సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్ సూచించారు.జలసిరి కార్యక్రమంలో భాగంగా ధర్మారం మండలం పత్తిపాక గ్రామంలో బుధవారం ఏపీఓ రవి,టీఏ భూలక్ష్మితో కలిసి వారు ఊటకుంట నిర్మాణ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ ఇంకుడు గుంతలు, పంటకుంటలు నిర్మించడం ద్వారా వర్షపు నీటిని భూమిలోకి ఇంకింపజేసి భూగర్భ జలమట్టాన్ని పెంచుకోవచ్చని తెలిపారు. భవిష్యత్తులో నీటి కొరత సమస్య తలెత్తకుండా రైతులు నీటి యాజమాన్య పద్ధతులను పాటించాలని సూచించారు.ప్రతి రైతు నీటి సంరక్షణపై అవగాహన పెంచుకొని ఊటకుంటలు, పంటకుంటలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కిరణ్‌కుమార్,ఉపసర్పంచ్ పూసల మల్లేశం, వార్డు సభ్యులు జోగుల లక్ష్మి కొమురయ్య, రేషవేణి మహేష్,ఫీల్డ్ అసిస్టెంట్ మల్లయ్య, భాస్కర్,స్థానిక రైతులు పాల్గొన్నారు.



# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన సర్పంచ్ శ్రావణి

## - మెనూ బోర్డు ఏర్పాటు చేయాలని సిబ్బందికి సూచన

**ధర్మారం, ఆగస్టు19(ప్రజా జ్యోతి):**

పత్తిపాక గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న మధ్యాహ్న భోజన కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ మాందాల శ్రావణి హరీష్ బుధవారం ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం నాణ్యత, రుచి, పరిశుభ్రతపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.విద్యార్థులకు ప్రతిరోజూ ప్రభుత్వం నిర్దేశించిన మెనూ ప్రకారం పోషకాహారం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే పాఠశాలలో ప్రభుత్వం నిర్దేశించిన మధ్యాహ్న భోజన మెనూ వివరాలను విద్యార్థులు, తల్లిదండ్రులకు స్పష్టంగా తెలిసేలా మెనూ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రత విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు కొనసాగించాలని సర్పంచ్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్‌మెంట్‌కు చెందిన ఎం ఎల్ హెచ్ పి శ్రీలత, ఆశా వర్కర్లు, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.



# పాఠశాలల క్రీడా నిధులు పెంచాలి..

## - రూ.25 వేలతో క్రీడా అవసరాలు తీరవు
## - ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలకు పెద్దపీట వేయాలి
## - మంత్రులకు పేట పెద్దపల్లి జిల్లా నాయకుల వినతి

**సుల్తానాబాద్: ఆగస్టు 19 (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ పాఠశాలలకు మంజూరు చేస్తున్న క్రీడా నిధులను పెంచాలని పేట పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వేల్పుల సురేందర్, ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ కోరారు. ఈ మేరకు మంత్రులకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శారీరక, మానసిక వికాసంతోపాటు క్రీడా ప్రతిభను పెంపొందించేందుకు ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రస్తుతం పాఠశాలలకు మంజూరు చేస్తున్న రూ.25 వేల నిధులు క్రీడా అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదని వారు పేర్కొన్నారు. క్రీడా సామగ్రి ధరలు పెరగడంతో పాటు విద్యార్థుల సంఖ్య, క్రీడల్లో వారి భాగస్వామ్యం పెరిగిందన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ తదితర క్రీడలకు అవసరమైన పరికరాల కొనుగోలుకు అధిక వ్యయం అవుతోందని తెలిపారు.

**పోటీలకు వెళ్లాలంటే..**

పాఠశాల స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు ప్రయాణం, ఆహారం, క్రీడా దుస్తులు, పరికరాలు తదితర ఖర్చులు అవుతున్నాయని వివరించారు. దీంతో పాఠశాలలపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థుల ప్రయాణం, ఆహారం తదితర ఖర్చులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రులను కోరారు.

**ప్రత్యేక క్రీడా బడ్జెట్ అవసరం**



ప్రభుత్వ పాఠశాలలకు ప్రతి సంవత్సరం అవసరమైన క్రీడా సామగ్రిని అందించేలా ప్రత్యేక క్రీడా బడ్జెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు మరింత ఆర్థిక సహకారం అందించాలని కోరారు. విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తు, క్రీడా అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రూ.25 వేల క్రీడా నిధులను పెంచాలని డాక్టర్ వేల్పుల సురేందర్, దాసరి రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కే లక్ష్మణ్ పెద్దపెల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ సుల్తానాబాద్ మండలం ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ తాండ్ర ప్రణయ్ వ్యాయామ ఉపాధ్యాయులు జి వెంకటేష్ వెంకట్ పిడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు అంతడుపుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

# లక్ష్మీపురంలో రైతులకు ఎల్.ఆర్.ఏ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం

**మంథని, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):**

ల్యాండ్ మార్క్ రీజన్ అగ్రి (ఎల్.ఆర్.ఏ) ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శనివారం లక్ష్మీపురం గ్రామంలో రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్.ఆర్.ఏ ప్రాజెక్ట్ ఫీల్డ్ ఆఫీసర్ ఎస్. రాజశేఖర్ మాట్లాడుతూ పత్తి సాగులో అంతర పంటల ప్రాముఖ్యత, సహజ కషాయాల తయారీ, వినియోగం గురించి వివరించారు. భూసార పరీక్షల ఆధారంగా మాత్రమే ఎరువులు వేయాలని, 4ఆర్ పద్ధతులను పాటించాలని సూచించారు. పత్తి పంటలో 45 రోజుల వరకు ఎలాంటి పురుగు మందులు పిచికారీ చేయవద్దని, అత్యంత విషపూరితమైన పురుగు మందులను అసలు వాడవద్దని రైతులకు స్పష్టం చేశారు. అదే సమయంలో వ్యవసాయంతో పాటు ఆగ్రోఫారెస్ట్రీ ప్లాంటేషన్ చేపట్టాలని పిలుపునిచ్చారు. కూలీల ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పిస్తూ, పురుగు మందులు పిచికారీ చేసే సమయంలో తప్పనిసరిగా పి.పి.ఇ కిట్ ధరించాలని, ఇంటి వద్దగానీ, చేను వద్దగానీ ప్రథమ చికిత్స పెట్టె అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అలాగే కూలీల వివరాలను రికార్డు చేయాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెరుకుతోట సురేష్ పటేల్, ఫీల్డ్ ఆఫీసర్లు సి.హెచ్. మహేష్, ప్రశాంత్ రాజు తో పాటు గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# భక్తుల సౌకర్యార్థం శివలింగానికి షెడ్ నిర్మాణం

**వీణవంక, ఆగస్ట్ 19 (ప్రజాజ్యోతి )**



కరీంనగర్ జిల్లా వీణవంక మండలం మల్లారెడ్డిపల్లి గ్రామంలో మానేరు నది ఒడ్డున భక్తుల సౌకర్యార్థం శివలింగానికి పీవీసీ షెడ్ నిర్మించి అందంగా అలంకరించారు.మల్లారెడ్డిపల్లితో పాటు చుట్టుపక్కల గ్రామాల నుంచి భక్తులు మానేరు నదికి వచ్చి గంగాస్నానాలు ఆచరించి, అనంతరం మొక్కులు చెల్లించుకునేవారు. అయితే వాగు ఒడ్డున దేవాలయం లేకపోవడంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొనేవారు.ఈ సమస్యను అప్పటి సర్పంచ్ మేకల ఎల్లారెడ్డి గుర్తించి కాంగ్రెస్ పార్టీ నాయకులు కొమ్మిడి రాకేష్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. ఆయన సూచనలు, సలహాలతో దాతల సహకారంతో మానేరు వాగు ఒడ్డున 2026 ఏప్రిల్ 28న రామాలయంతో పాటు శివలింగాన్ని ప్రతిష్ఠించారు.తాజాగా హైదరాబాద్ నుంచి ప్రత్యేకంగా షెడ్ నిర్వాహకులను రప్పించి శివలింగం చుట్టూ పీవీసీ షెడ్‌ను నిర్మించి సుందరంగా తీర్చిదిద్దారు. దీంతో గంగాస్నానాలకు వచ్చే భక్తులకు పూజలు, మొక్కులు చెల్లించుకునేందుకు మరింత సౌకర్యం కలగనుంది.భక్తుల సౌకర్యార్థం దేవాలయం నిర్మాణానికి కృషి చేయడంతో పాటు పీవీసీ షెడ్ ఏర్పాటుకు సహకరించిన అప్పటి సర్పంచ్ మేకల ఎల్లారెడ్డికి మల్లారెడ్డిపల్లి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రజాజ్యోతి
గురువారం 20 ఆగస్టు 2026

# వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో ఎంఎంఎస్ పరీక్షకు పుస్తకాలు పంపిణీ..

**- నేషనల్ మెన్స్ కం మెరిట్ స్కాలర్షిప్ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభ సాధించాలి..**

**- మంథని చాటర్ ప్రెసిడెంట్ పొల్లాల వెంకటేశ్వర్లు, ఇల్లందుల కిషోర్..**

**ముత్తారం,ఆగష్టు19(ప్రజా జ్యోతి)**

మండలంలోని దరియాపూర్ గ్రామంలోని తెలంగాణ మోడల్ స్కూల్ 8వ తరగతి విద్యార్థులకు ఎన్ఎంఎంఎస్ (నేషనల్ మీన్స్–కమ్–మెరిట్ స్కాలర్‌షిప్)అర్హత పరీక్షకు అవసరమైన పుస్తకాలను వాసవి ఇంటర్నేషనల్ క్లబ్‌మంథని ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ కార్యక్రమానికి వాసవి ఇంటర్నేషనల్ క్లబ్‌మంథని చార్టర్ ప్రెసిడెంట్ వోల్లాల వెంకటేశ్వర్లు,గవర్నర్ ఇల్లందుల కిషోర్ కుమార్,ప్రెసిడెంట్ గంప ఆదిత్య,సెక్రటరీ యేల్లంకి హరి ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. క్రమశిక్షణ,పట్టుదలతో చదివి ఎన్ఎంఎంఎస్ పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేలా పలు స్ఫూర్తిదాయకమైన సందేశాలను అందించారు. కష్టపడి చదివే ప్రతి విద్యార్థికి అవకాశాలు లభిస్తాయని, ప్రస్తుతం అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థుల చదువుకు సంబంధించిన అవసరాలతో పాటు భవిష్యత్తులో ఏర్పడే అత్యవసర విద్యా అవసరాలకు తమవంతు సహాయ సహకారాలను కొనసాగిస్తామని క్లబ్ ప్రతినిధులు హామీ




ఇచ్చారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ శ్రీ కేసరి సంతోష్ కుమార్ మాట్లాడారు విద్యార్థుల విద్యాభివృద్ధికి వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ అందిస్తున్న సహకారం అభినందనీయమన్నారు. విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను అందించడం ద్వారా వారి చదువుకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని పేర్కొన్నారు.పాఠశాల తరఫున క్లబ్ సభ్యులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,సిబ్బంది,8వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

# కేజీ టు పీజీ పాఠశాల కనీస వసతుల పై పరిశీలన

**- జిల్లా విద్యాధికారి మొండయ్య**



**గంభీరావుపేట ఆగస్టు 19 (ప్రజా జ్యోతి);**

గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో కనీస వసతులను జిల్లా విద్యాధికారి మొండయ్య బుధవారము ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో కనీస వసతులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు ఇటీవల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా విద్యాధికారి పాఠశాలలోని వసతులను ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థుల



కనీస వసతులైన మూత్రశాలలను పరిశీలించి ప్రస్తుతం ఉన్న మూత్రశాలలను విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా తరగతి గదులు, మధ్యాహ్న భోజన తీరును పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకు ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేసి మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు. నీటి వసతి పై ప్రధానోపాధ్యాయులు చంద్రకళ విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లగా ప్రస్తుతం గ్రంథాలయం వద్ద ఉన్న బోరు మోటర్ ద్వారా నీటి సౌకర్యం కల్పించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, చంద్రకళ తోపాటు పలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# పల్లిమక్తలో పాగింగ్ మిషన్ తో దోమల బెడద నివారణకు చర్యలు

**కొనరావుపేట, ఆగస్టు.19(ప్రజాజ్యోతి)**

వర్షాలతో పెరుగుతున్న దోమల బెడదను నివారించేందుకు గ్రామపంచాయతీ పాలకవర్గం పాగింగ్ మిషన్తో చర్యలు చేపట్టారు. కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో వివిధ వార్డులలో బహిరంగ ప్రదేశాల్లో పాగింగ్ నిర్వహించారు వర్షాల సేపద్యంలో దోమల వల్ల వచ్చే వ్యాధుల నివారణకు ఈ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ జిన్న అనుష అనిల్ కుమార్,తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



# వీణవంకలో ఘనంగా పోచమ్మ తల్లి బోనాలు..

## పాల్గొన్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**వీణవంక, ఆగస్ట్ 19(జిల్లా ఇంచార్జ్ )**

వీణవంక మండల కేంద్రంలో బుడగ జంగాల సోదరులు, సోదరీమణులు ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాల వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై పోచమ్మ తల్లిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా బోనాలు ఎత్తుకుని భక్తిశ్రద్ధలతో మహిళలు నిర్వహించిన ఊరేగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి పాల్గొన్నారు. పోచమ్మ తల్లి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు.బుడగ జంగాల సోదరులు, సోదరీమణులు సంప్రదాయబద్ధంగా నిర్వహించిన బోనాల వేడుకలను ఎమ్మెల్యే అభినందించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, బుడగ జంగాల సంఘం సభ్యులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





# ప్రజా ఆరోగ్య పరిరక్షణ సమితి ఏర్పాటు

## మెడికల్ మాఫియా పై పోరాటం

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఆగస్టు 19 (ప్రజా జ్యోతి,)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో మెడికల్ మాఫియా ఆగడాలను అరికట్టాలనే ఉద్దేశంతో ప్రజా ఆరోగ్య పరిరక్షణ పోరాట సమితి ఆవిర్భావం జరిగిందని సిరిసిల్ల లో మీడియా సమావేశంలో తెలిపారు మెడికల్ మాఫియా పై పోరాటాన్ని చేయడానికి ఏర్పాటు చేసినట్లు సమితి సభ్యులు ప్రకటించినారు.ఈ సందర్భంగా సమితి నాయకులు బుస్స వేణు మాట్లాడుతూ అనారోగ్యంతో ఆసుపత్రికి వెళ్ళితే అడుగడుగునా మోసం చేస్తున్నారని ఆరోపించారు ప్రజలు వైద్యులను దేవుళ్ళుగా భావిస్తారని, కానీ కొందరు వైద్యులు రాక్షసుల్లా ప్రవర్తిస్తున్నారని ఘాటుగా విమర్శించారు. రోగం ఒకటైతే డాక్టర్ రాసే మందొకటిగా ఉంటుందని, రాసిన మందు ఒకటి ఉంటే ఇచ్చేమందు మరొకటిగా ఉంటుందని, చిన్నగా జ్వరం వచ్చి ఆసుపత్రికి వెళ్తే పది రకాల మందులు 20 రకాల టెస్టులు చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ లోని కార్పొరేట్ ఆసుపత్రుల కంటే సిరిసిల్ల ఆసుపత్రుల్లో బిల్లు లు ఎక్కువగా వేస్తున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆస్పత్రిలో మోసానికి యత్నించినట్లయితే తమ దృష్టికి తీసుకురావాలని ప్రజల పక్షాన ఉండి మెడికల్ మాఫియా కు వ్యతిరేకంగా పోరాడి న్యాయం చేయించడానికి తాము సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు.



## భారీ అక్రమ పిడిఎస్ బియ్యం పట్టివేత

### - వివరాలు వెల్లడించిన వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్

**వేములవాడ,ఆగస్టు,19:ప్రజాజ్యోతి.**

వేములవాడ రూరల్ మండలం పరిధిలో అక్రమంగా తరలిస్తున్న 20 క్వింటాళ్ల పిడియస్ బియ్యాన్ని వట్టెంల గ్రామం లో ఒక గుడిసెలో నిల్వ చేశారు అనే సమాచారం మేరకు గుంట ఎల్లయ్య గుడిసె లో 20 క్వింటల్లా బియ్యం ను మరియు రెండు ఆటో లో తరలిస్తున్న 10 క్వింటల్లా బియ్యం మొత్తం 30 క్వింటల్లా బియ్యం ను మరియు ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్టు వేములవాడ రూరల్ ఎస్సై వెంకట్రాజం తెలిపారు.వివరాల ప్రకారం తక్కువ ధర కి పిడిఎస్ బియ్యాన్ని కొనుగోలు చేసి ఎక్కువ ధర కు అమ్ముటకొరకు పిడిఎస్ బియ్యాన్ని నల్గొండ వైపు తరలిస్తుండగా ఇద్దరూ వ్యక్తులు వానరసి శ్రీనివాస్, మోతె భాను ప్రసాద్, గుంట ఎల్లయ్య లను అదుపులోకి తీసుకొని రెండు ఆటో లను సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం తెలిపారు.పిడియస్ బియ్యం పెద్ద మొత్తం లో పట్టుకున్న వేములవాడ రూరల్ ఎస్ ఐ వెంకట్రాజం, కానిస్టేబుల్ దేవరాజు, సిబ్బంది ని వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ అభినందించారు.



## జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి ఆగష్టు 19 (ప్రజాజ్యోతి)**

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇటీవల ఎన్నికైన నూతన పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు బుధవారం రోజున జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మహేష్ బి. గితే మర్యాదపూర్వకంగా కలుసుకుని మొక్కలను అందజేశారు.ఈసందర్భంగా ఎన్నికల నోడల్ అధికారి స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ వెంకటేశ్వర్లు జిల్లా పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గ సభ్యులను జిల్లా ఎస్పీ గారికి పరిచయం చేశారు.అధ్యక్షుడిగా గోపాల్ , ఉపాధ్యక్షులుగా ఇన్స్పెక్టర్ రవి ,ఎస్.ఐ వెంకట్రాజం, సెక్రటరీగా ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ గా శ్రీనాథ్ రాజ్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రకాష్ , ట్రెసరర్ గా వేణు, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబెర్స్ గా గోపాల్, శ్రీనివాస్ సుధాకర్, పద్మ,మహేష్ ,తిరుపతి, కో అప్షన్ సబ్యులుగా రిజర్వ్ ఇన్స్పెక్టర్ మధుకర్, మహిళ కానిస్టేబుల్ ప్రియాంక ఉన్నారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులకు ముందుగా అభినందనలు తెలిపారు. పోలీస్ సిబ్బంది సమస్యలపై తక్షణమే స్పందించి, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పోలీస్ అధికారుల సంఘం సిబ్బందికి అండగా నిలుస్తూ, స్ఫూర్తిదాయకంగా పనిచేయాలని ఎస్పీ గారు ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వర్లు,నూతన పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## వేములవాడలో ఘనంగా వనమహోత్సవం..

## కార్యక్రమంలో పాల్గొన్న చైర్మన్ పుల్కం రాజు

**వేములవాడ,ఆగస్టు,19:ప్రజాజ్యోతి.**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలోని 11వ వార్డులో బుధవారం ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్య అతిథిగా హాజరై వార్డు వ్యాప్తంగా ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి దాదాపు 500 మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమవంతు కృషి చేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. పర్యావరణాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు. ప్రభుత్వం ఎంతో ఆశయంతో నిర్వహిస్తున్న వనమహోత్సవ కార్యక్రమాన్ని వేములవాడ పట్టణంలో విజయవంతంగా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. రాబోయే భవిష్యత్తు తరాలకు ఆహ్లాదకరమైన, పరిశుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటి వాటిని రక్షించాలని ఆయన పిలుపునిచ్చారు.త్వరలోనే స్థానిక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నేతృత్వంలో వేములవాడ పట్టణంలోని ప్రతి ఇంటికీ ఒక పూల మొక్క, ఒక పండ్ల మొక్కను ఉచితంగా పంపిణీ చేసేందుకు మున్సిపల్ పాలకవర్గం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని ఆయన వెల్లడించారు. పట్టణాన్ని పచ్చదనంతో నింపి, పర్యావరణ పరిరక్షణలో వేములవాడను ఆదర్శంగా తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ వనమహోత్సవంలో భాగస్వాములై తమ ఇళ్ల వద్ద, ఖాళీ స్థలాల్లో మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, స్థానిక వార్డు మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది మరియు వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## పేకాట స్థావరాలపై జిల్లా టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఆకస్మిక దాడులు

### - 06మందిపై కేసు నమోదు..9,900/- రూ.,06 మొబైల్ ఫోన్లు,52 పేక ముక్కలు స్వాధీనం

### - అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**రాజన్న ప్రతినిధి ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)**

సిరిసిల్ల పట్టణ పరిధిలోని కొత్త బస్టాండ్ సమీపంలోని ఆర్టీసీ కార్ వాషింగ్ సెంటర్ వద్ద నమిలికొండ నర్సయ్య అనే వ్యక్తి ఒక ఇల్లు కిరాయి తీసుకొని అక్రమంగా డబ్బులు పందెంగా పెట్టుకొని పేకాట అడుతున్నారన్న విశ్వసనీయ సమాచారం మేరకు మంగళవారం రోజు రాత్రి టాస్క్‌ఫోర్స్ ఎస్.ఐ అనిల్ ఆధ్వర్యంలో టాస్క్‌ఫోర్స్ సిబ్బందిస్ పట్టణ పోలీసులు తనిఖీలు నిర్వహించగా పేకాట ఆడుతున్న 06 మందిని అదుపులోనికి తిసుకొని వారి వద్ద 9,000/- రూపాయలు, 06 మొబైల్ ఫోన్లు,52 పేక ముక్కలు స్వాధీనం చేసుకొని సిరిసిల్ల పట్టణ పోలీస్ స్టేషన్ లో అప్పజెప్పగా కేసు నమోదు చేయడం జరిగిందని టాస్క్‌ఫోర్స్ సి.ఐ నటేష్ తెలిపారు.జిల్లాలో ఎక్కడైనా పేకాట, జూదం తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా, వాటికి స్థావరాలు ఏర్పాటు చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం పోలీస్ వారికి అందించి పోలీస్ వారికి సహకరించాలని తెలిపారు.

**నిందుతుల వివరాలు:**

1.వొల్లాల రమేష్,వయస్సు 47 సం, సర్దార్‌నగర్, సిరిసిల్ల.
2.పెరాల కరుణాకర్ రావు, తండ్రి గోపాల్ రావు, వయస్సు 52 సం., హుజురాబాద్.
3.నమిలికొండ నర్సయ్య, వయస్సు 41 సం., పోతిరెడ్డిపల్లి గ్రామం, ఎల్లారెడ్డిపేట మండలం.
4.ముత్యాల అఖిల్,వయస్సు 34 సం.,కోరుట్ల బస్టాండ్ సమీపం, వేములవాడ. 5.మెరుగు లక్ష్మణ్ వయస్సు 48 సం., పల్లె నిజామాబాద్, కోనరావుపేట మండలం. 6.గుండా సతీష్ ,వయస్సు 43 సంవత్సరాలు, వెంకంపేట, సిరిసిల్ల.




## పార్థీనియం నిర్మూలనపై రైతులకు అవగాహన

**మంథని, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):**



మంథని మండలం సూరయ్యపల్లి రైతు వేదికలో శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, కృషి విజ్ఞాన కేంద్రం రామగిరి ఖిల్లా, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో బుధవారం సంయుక్తంగా పార్టీనియం నిర్మూలన పై రైతులకు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త డా. టి. వినోద్ కుమార్, పార్టీనియం వల్ల పంటలు, మనుషులు, జంతువులకు కలిగే నష్టాలను రైతులకు వివరించారు. పార్థీనియం అనే కలుపు మొక్క పత్తి, కంది, పొలం గట్ల మీద అధికంగా ఉండి పంట దిగుబడిని 35 శాతం వరకు తగ్గిస్తుందని దీనితోపాటు పంటకు పోషకాలను, నీటిని అందకుండా చేస్తూ ఎదుగుదలను అడ్డుకుంటుందని వివరించారు. మనుషులకు, జంతువులకు పార్టీనియం వలన విషపూరిత ప్రభావాలు ఉంటాయని తెలిపారు. మనుషుల్లో అయితే చర్మ ఎలర్జీలు, శ్వాస సంబంధిత సమస్యలు, పశువుల్లో పాలు చేదుగా మారే అవకాశం ఉన్నందున రైతులు ఎప్పటికప్పుడు వీటిని పూత రాకముందే తీసివేసి ఖాళీ ప్రదేశాల్లో వీటిని తగులబెట్టి శాశ్వతంగా నిర్మూలన చేయాలని లేకుంటే ఈ కలుపు మొక్క పుప్పొడి వేల సంఖ్యలో విత్తనాలను వెదజల్లుతూ తీవ్ర నష్టం చేకూరుస్తుందన్నారు. రసాయనిక పరంగా నిర్మూలన చూసినట్లయితే 2 4డి, గ్లైఫోసిట్ వంటి మందులతో దీనిని నిర్మూలించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మంథని అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ అంజనీ, మండల వ్యవసాయ అధికారి నవ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ,ఫిలిప్పీన్స్ లో ఇండియన్ ఎంబసీని సందర్శించిన ఎన్నారై అడ్వైజరీ కమిటీ

## - మనీలాలో కమిషన్ ఆన్ ఫిలిప్పీన్స్ ఓవర్సీస్ అధికారులతోనూ భేటీ

## - ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి వెల్లడి

వేములవాడ,ఆగస్టు,19:ప్రజాజ్యోతి.

తెలంగాణ రాష్ట్రం నుంచి గల్ఫ్ దేశాల్లో ఉపాధి కోసం వలస వెళ్లిన సుమారు 15 లక్షల మంది కార్మికుల సంక్షేమం కోసం మెరుగైన వలస విధానాన్ని రూపొందించేందుకు రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ బృందం సభ్యులు బుధవారం ఫిలిప్పీన్స్ దేశ రాజధాని మనీలాలోని ఇండియన్ ఎంబసీని సందర్శించారు...

ఆ తర్వాత మనీలాలోని కమిషన్ ఆన్ ఫిలిప్పీన్స్ ఓవర్సీస్ ఉన్నతాధికారులతోనూ కమిటీ సభ్యులు భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఉత్తమ వలస విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఫిలిప్పీన్స్ దేశ వలస విధానాన్ని ఆ దేశ ఉన్నత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిటీ సభ్యులకు వివరించారు. ప్రపంచంలోనే అత్యుత్తమ వలస విధానాన్ని అమలు చేస్తున్న ఫిలిప్పీన్స్ దేశంలో అమలులో ఉన్న విధి విధానాలను క్షుణ్ణంగా పరిశీలించి ఇదే తరహా మెరుగైన వలస విధానాన్ని గల్ఫ్ కార్మికుల కోసం అమలు చేసేందుకు కృషి చేస్తామని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్. భూపతి రెడ్డి వెల్లడించారు..

ఫిలిప్పిన్స్ దేశ రాజధాని మనీలాలో ఉన్న ఇండియన్ ఎంబసీ అంబసడర్ హర్ష కుమార్ జైన్, ఫస్ట్ సెక్రటరీ నీలేష్ కుమార్ రాయ్ లతో వలస కార్మికుల విధానాల అంశాలపై కమిటీ సభ్యులు సుధీర్ఘంగా చర్చించారు. గల్ఫ్ కార్మికులను సంక్షేమం కోసం ఫిలిప్పీన్స్ తరహా విధానాలను అమలు చేస్తామన్నరాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఎన్నారై అడ్వైజరి కమిటీ ఫిలిప్పీన్స్ దేశంలో పర్యటిస్తోంది.

ఎన్నారై అడ్వైజరీ కమిటీ చైర్మన్ అంబాసిడర్ డాక్టర్ బిఎం వినోద్





కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డి, సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, నంగి దేవేందర్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల, ప్రొఫెసర్లు విజయ్ కొర్ర, శ్రీనివాస్ జునుగురు తదితరులు ఈ బృందంలో ఉన్నారు..

# బ్రెడ్లు పంపిణీ చేసిన రాజరాజేశ్వరి లైన్స్ క్లబ్‌లి

కరీంనగర్ కలెక్టరేట్, ఆగస్టు, 19( ప్రజాజ్యోతి )

రాజరాజేశ్వరి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 18 డివిజన్ కొత్తపెల్లి హవేలీలో ఉచిత కంటి నేత్ర వైద్య శిబిరం నిర్వహించిన సందర్భంగా కంటి శస్త్ర చికిత్సకు అర్హులైన 20 మందిని బుధవారం రేకుర్తి ఉదార కంటి ఆసుపత్రిలో కంటి ఆపరేషన్లు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రాజరాజేశ్వరి లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బ్రెడ్లు వితరణ చేశారు, ఈ కార్యక్రమంలోఅధ్యక్షులు బండ కిషన్ రెడ్డి, రీజన్ చైర్మన్ ఆర్ ఎస్ పి రెడ్డి, రీజన్ కార్యదర్శి నరహరి లక్ష్మారెడ్డి, బి ఓ డి సభ్యులు బండ గోపాల్ రెడ్డి పాల్గొన్నారు.



# తనుశ్రీ డెవలపర్స్ ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు

తిమ్మాపూర్ ఆగస్టు 19 (ప్రజాజ్యోతి)

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలో బుధవారం తనుశ్రీ డెవలపర్స్ ఆధ్వర్యంలో ఘనంగా పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు డి సంపత్ జ్యోతి దంపతుల కోతూరు పుట్టినరోజు వేడుకలు తను శ్రీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించదరు.ఈ కార్యక్రమంలో తల్లి దండ్రులు దూల సంపత్ జ్యోతి అలాగే తను శ్రీ డేవాలపార్స్ సిఎండి ఎలుక సంతోష్ కుమార్ మేనేజర్లు శోభ, కొంపెల్లి కవిత శాంతికుమార్ ,లతా రెడ్డి, సౌమ్య రెడ్డి పద్మ, శాంతి కుమార్,రఘుపతి అంజయ్య,నాలుగు శ్రీనివాస్, రాంగోపాల్ రెడ్డి రవి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# ముత్తారం మండల కేంద్రంలో ప్రధాన రహదారి పనులకు మహర్దశ ఎన్నడు?

## - గంగాపురి లో ప్రారంభమై ఓడేడు వరకు పూర్తి కావలసిన రోడ్డు ..ముత్తారంలో మాత్రం ఎందుకు జాప్యం?

## - ప్రజలు ప్రాణాలను గుప్పిట్లో పెట్టుకుని రోడ్లమీద వెళ్లాల్సిన పరిస్థితి.. చినుకు పడితే చిత్తడే..

ముత్తారం,ఆగష్టు19 (ప్రజా జ్యోతి)

మంథని నుంచి ఓడేడు వరకు ప్రధాన రహదారి గతంలో అస్తవ్యస్తంగా ఉన్న ప్రధాన రహదారి ని మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక చెరువతో గంగపురి నుండి ఓ డేడు వరకు నూతన తార్ రోడ్డు నిర్మాణాన్ని చేశారు ఈ తారు రోడ్డు నిర్మాణం చేస్తున్న సందర్భంగా మండల ప్రజలు నాయకులకు, మంత్రి శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. కానీ మండల కేంద్రంలో మాత్రం రోడ్డు పనులు నిలిపినా కారణం ఎవరు అనేది ప్రజలకు తెలియని స్థితిలో ఉంది.? మండల కేంద్రం పరిధిలో మాత్రం రహదారి పనులు ముందుకు సాగకపోవడంపై స్థానికుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది.మండల కేంద్రం మీదుగా వెళ్లే ప్రధాన రహదారి పరిస్థితి రోజురోజుకూ అధ్వానంగా మారుతున్నా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంపై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి ముత్తారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారిని నాలుగు లైన్ల రహదారిగా అభివృద్ధి చేస్తామని కాంగ్రెస్ పార్టీకి చెందిన కొందరు నాయకులు కోరుతున్నట్లు విశ్వాసనీయ సమాచారశీ కానీ కొందరు అడ్డుపడుతున్నట్లు నాలుగు లైన్ల రహదారి అవసరం లేదనే అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నట్లు స్థానికంగా గుసగుసలు వినిపిస్తున్నాయి. కొందరు తమ భవనాలు రోడ్డు వెడల్పు కార్యక్రమంలో పోతున్నాయని రహదారి పనులకు నాలుగు లైన్ల రహదారి అవసరంలేదని అడ్డంకులు లేస్తున్నారని విమర్శలు వెలువెత్తుతున్నాయి. ప్రధాన రహదారి సమస్య దీంతో రహదారి విస్తరణ అంశం రాజకీయ వివాదంగా మారిందా?అనే చర్చ మండల కేంద్రంలో జోరుగా సాగుతోంది.రాజకీయాల మధ్య ప్రజలకు ఇక్కట్లు ప్రధాన రహదారి పనులు నిలిచిపోవడంతో ప్రతిరోజూ ఈ మార్గంలో ప్రయాణించే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారిపై గుంతలు,దుమ్ము,ధూళితో వాహనదారులు,పాదచారులు అవస్థలు పడుతున్నారు.వర్షం పడితే పరిస్థితి మరింత దారుణంగా మారి గుంతల్లో నీరు నిలిచి రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని స్థానికులు వాపోతున్నారు.మండల కేంద్రంతో పాటు ప్రధాన రహదారిని ఆనుకుని ఉన్న గ్రామాల ప్రజలు కూడా ఈ సమస్యతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.నిత్యం ాఠ శాలలు, కార్యాలయాలు, ఆసుపత్రులు, వ్యాపార అవసరాల కోసం రాకపోకలు సాగించే ప్రజలు రహదారి పరిస్థితిపై ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గత ఎన్నికల సమయంలో ముత్తారం ప్రధాన రహదారిని నాలుగు లైన్లుగా అభివృద్ధి చేస్తామని హామీలు ఇచ్చినప్పటికీ, ప్రస్తుతం మండల కేంద్రంలో నే పనులు ముందుకు సాగకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి నెలకొంది. ప్రజల అవసరాలకు ప్రాధాన్యం ఇవ్వాల్సిన సమయంలో రహదారి విషయంలోనే భిన్నాభిప్రాయాలు ఎందుకు? అని మండల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. నాలుగు లైన్ల రహదారి సాధ్యమా? కాదా? అన్న విషయాన్ని సంబంధిత అధికారులు స్పష్టంగా ప్రకటించి, ప్రజలకు వాస్తవ పరిస్థితిని తెలియజేయాలని కోరుతున్నారు.మంత్రి శ్రీధర్ బాబు, అధికారులు ప్రజల ఇక్కట్లు గమనించి పనులు ప్రారంభించాలి..



### వెంటనే పనులు ప్రారంభించాలి

ముత్తారం మండల కేంద్రంలోని ప్రధాన రహదారి పనులపై ఇకనైనా ప్రభుత్వం జాప్యం చేయకుండా మంత్రి శ్రీధర్ బాబు, సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించి ప్రజల ఇబ్బందులను రాజకీయాలకు అతీతంగా పరిగణించి శాశ్వత పరిష్కారం చూపాలని మండల కేంద్ర ప్రజలు కోరుతున్నారు..

# తిరుపతి రెడ్డి తండ్రి ఆది రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

వీణవంక, ఆగస్ట్ 19(ప్రజాజ్యోతి )

వీణవంక మాజీ ఎంపీపీ తిరుపతి రెడ్డి తండ్రి ఆది రెడ్డికి ఇటీవల మోకాలి శస్త్రచికిత్స జరిగింది. విషయం తెలుసుకున్న హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి బుధవారం ఆది రెడ్డిని పరామర్శించారు.ఆది రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే వెంట పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# రూ.800 కోట్లతో మంథని రోడ్ల అభివృద్ధి పనులు పనులను 18 నెలల్లో పూర్తి చేస్తాం

- ప్రతి 15 రోజులకు మంథని రహదారి పనులపై సమీక్ష
- రూ.20 కోట్లతో ఎన్ఎసి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్
- మంథని- కమాన్‌పూర్ ఫోర్ లైన్ రహదారికి రూ.200 కోట్లు మంజూరుకు సీఎం ఆమోదం తీసుకుంటాం- రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి

ప్రత్యామ్నాయ పంటలు, ఆయిల్‌పామ్ సాగు వైపు రైతులు దృష్టి సారించాలి- వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మంథనిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రులు కోమటిరెడ్డి, తుమ్మల, శ్రీధర్ బాబు





**మంథని, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):**

మంథని నియోజకవర్గ అభివృద్ధికి ప్రభుత్వం భారీగా నిధులు మంజూరు చేస్తోందని, గత రెండున్నరేళ్లలో సుమారు రూ.800 కోట్ల విలువైన అభివృద్ధి పనులకు నిధులు కేటాయించామని, ఈ పనులను 18 నెలల్లో పూర్తి చేస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలిపారు. మంథని మున్సిపాలిటీ పరిధిలోని గంగాపురి వద్ద రూ.20 కోట్లతో ఎన్ఎసి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్, రూ.21 కోట్లతో మంథనిరామగుండం నాలుగు లేన్ల రహదారి విస్తరణ పనులకు, రూ.97 కోట్లతో ఇతర ఆర్అండ్‌బీ రహదారి పనులకు మంథని పట్టణంలో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో రూ.15 కోట్లతో బీటీ రోడ్లు, రూ.9 కోట్లతో అంతర్గత సీసీ రోడ్ల అభివృద్ధి పనులకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంథని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన బహిరంగ సభలో నాలుగు మండలాల లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు, కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్ చెక్కులు, సీఎంఆర్ఎఫ్ చెక్కులు, మైనార్టీలకు కుట్టుమిషన్లు, మహిళా స్వశక్తి సంఘాలకు చెక్కులను మంత్రులు పంపిణీ చేశారు. ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థను నిలబెట్టిన మహనీయుడు పీవీ నరసింహారావు, అజాతశత్రువు స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు ప్రాతినిధ్యం వహించిన మంథని నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనడం తన అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. తన సహచర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆహ్వానం మేరకు మంథనికి రావడం సంతోషంగా ఉందన్నారు. మంథని నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి రూ.800 కోట్లకు పైగా నిధులు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. నల్గొండలో కూడా ఇంత భారీగా నిధులు మంజూరు కాలేదన్నారు. గోదావరి నదిపై హై లెవల్ బ్రిడ్జికి రూ.125 కోట్లు, బైపాస్ రహదారికి రూ.162 కోట్లు, హెచ్ఏఎం రహదారులకు రూ.203 కోట్లు, మంథనిఓడేడు రహదారికి రూ.60 కోట్లు పనులకు నిధులు మంజూరు చేశామని చెప్పారు. మంథని నియోజకవర్గంలోని అన్ని రహదారుల పనులను 18 నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు. ప్రతి 15 రోజులకు మంథని రహదారుల పనులపై సమీక్ష నిర్వహిస్తామని చెప్పారు. ప్రజలందరికీ డబుల్ రోడ్డు సౌకర్యం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. కమాన్‌పూర్ నుంచి మంథని మున్సిపాలిటీ వరకు నాలుగు లేన్ల రహదారి నిర్మాణానికి సుమారు రూ.200 కోట్లు మంజూరు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆమోదం తీసుకుని, వచ్చే 15 రోజుల్లో ప్రక్రియను పూర్తి చేస్తామని మంత్రి వెల్లడించారు. గంగాపురి వద్ద నిర్మిస్తున్న ఎన్ఎసి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను మహిళలు, యువతకు ఉపయోగపడేలా తీర్చిదిద్దుతామని తెలిపారు. ఆరు నుంచి ఎనిమిది నెలల్లో కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకువచ్చి వివిధ కోర్సుల్లో శిక్షణ అందిస్తామని చెప్పారు.ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం లభించడం సాధ్యం కాదని, ప్రైవేట్ రంగంలో ఉపాధి పొందేందుకు యువత నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.రామగుండం నియోజకవర్గ అభివృద్ధికి కూడా సుమారు రూ.200 కోట్ల పనులకు నిధులు మంజూరు చేశామని మంత్రి తెలిపారు. రహదారులు, మౌలిక వసతుల అభివృద్ధితో పరిశ్రమలు, వ్యాపారాలు అభివృద్ధి చెందడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.ప్రతి ఒక్కరూ తమ పేరును ఎస్ఐఆర్ ముసాయిదా జాబితాలో పరిశీలించుకోవాలని, ప్రతి ఓటు ముఖ్యమైనదేనని మంత్రి సూచించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ కష్టకాలంలో కూడా మంథని ప్రజలు తమ వెంట ఉన్నారని తెలిపారు. ఈ ప్రాంత అభివృద్ధికి రూ.800 కోట్ల నిధులు మంజూరు చేయడం కూడా తక్కువేనని అన్నారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ప్రతిభావంతుడని, ఏ పనినైనా పూర్తి చేయగల సామర్థ్యం ఆయనకు ఉందన్నారు. దివంగత శ్రీపాదరావుతో కలిసి పనిచేసే అవకాశం తనకు లభించిందని, శాసనసభ స్పీకర్‌గా ఆయన మంచి విలువలతో పనిచేశారని మంత్రి గుర్తు చేశారు. మంథని అభివృద్ధి కోసం ప్రతి ముఖ్యమంత్రి నుంచి నిధులు తీసుకురావడంలో శ్రీధర్‌బాబు కృషి చేస్తున్నారని తెలిపారు.మంథని నియోజకవర్గంలో మంజూరైన అన్ని అభివృద్ధి పనులను నిర్ణీత సమయంలో నాణ్యతతో పూర్తి చేయాలని స్థానిక నాయకత్వానికి సూచించారు. శ్రీధర్‌బాబుకు మంచి పేరు వచ్చేలా స్థానిక నాయకులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. ప్రభుత్వం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికీ రైతులు, మహిళలు, చేనేత కార్మికులకు అండగా నిలుస్తోందన్నారు. ఈ ఏడాది చిలకపచ్చ రంగులో నాణ్యమైన ఇందిరమ్మ చీరలను అందిస్తున్నామని తెలిపారు. రైతు భరోసా కింద రూ.36 వేల కోట్లు అందించామని, రూ.1 లక్ష కోట్ల విలువైన పంటలను కొనుగోలు చేశామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కోసం రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని తెలిపారు. ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ మంథని ప్రజల ఆశీస్సులతో తాను ఎమ్మెల్యేగా ఎన్నికై, కాంగ్రెస్ అధిష్ఠానం ఆశీస్సులతో మంత్రిగా బాధ్యతలు చేపట్టానని తెలిపారు. మంథని ప్రాంతానికి గత రెండున్నరేళ్లలో సుమారు రూ.800 కోట్ల అభివృద్ధి పనులకు నిధులు మంజూరయ్యాయని తెలిపారు. మంథని పట్టణంలోని బ్రిడ్జి నుంచి బస్ డిపో వరకు రూ.15 కోట్లతో రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామని, మానేరు నదిపై కూడా వంతెన మంజూరైందని చెప్పారు. మంథనిలో మౌలిక వసతుల అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని తెలిపారు.గోదావరి నదిపై హై లెవల్ బ్రిడ్జి, అవసరమైన రహదారి విస్తరణ పనులకు నిధులు మంజూరు చేసిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అవసరమైన భూసేకరణ ప్రక్రియను త్వరగా పూర్తి చేసి, రహదారి పనులను వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంపు, కొత్త రేషన్ కార్డుల జారీ, పాత కార్డుల్లో కొత్త లబ్ధిదారుల చేరిక, డైట్ ఛార్జీల పెంపు, కాస్మెటిక్ ఛార్జీల పెంపు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500కే గ్యాస్ సిలిండర్ వంటి పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. గత పది సంవత్సరాల్లో పేదల గృహ నిర్మాణం నిర్లక్ష్యానికి గురైందని, తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలో ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి 3,500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. ప్రతి లబ్ధిదారుడికి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు అందిస్తున్నామని చెప్పారు. మంథని ప్రాంతానికి పరిశ్రమలను తీసుకురావడంపై ప్రత్యేక దృష్టి సారించామని, కోకాకోలా వంటి బహుళజాతి సంస్థ మంథనిలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చిందని తెలిపారు. చిన్న సాఫ్ట్‌వేర్ కేంద్రం కూడా ప్రారంభమైందన్నారు.యువతకు నైపుణ్య శిక్షణ అందించేందుకు ఇంజినీరింగ్ కళాశాల, పాలిటెక్నిక్ కళాశాలలతో పాటు ఏటిసి, ఎన్ఎసి స్కిల్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఎన్ఎసి స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌కు రూ.20 కోట్లు కేటాయించామని చెప్పారు. ఎనిమిది నెలల్లో కేంద్రాన్ని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను కోరారు. అప్పటివరకు సెంటినరీ కాలనీలో ఉన్న సింగరేణి భవనాలలో నాక్ కేంద్రం నడపాలని మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. మంథని ప్రాంతంలో ఈ ఏడాది తక్కువ వర్షపాతం నమోదవుతున్న నేపథ్యంలో నీటిని పొదుపుగా వినియోగించాలని మంత్రి సూచించారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితుల దృష్ట్యా రైతులు ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని, వరి సాగును తగ్గించాలని కోరారు. ఆయిల్‌పామ్ వంటి ప్రత్యామ్నాయ పంటలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను రైతులు వినియోగించుకోవాలని సూచించారు.







# రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి

**కరీంనగర్ క్రైం, ఆగస్టు 19, (ప్రజాజ్యోతి):**



రోడ్డు ప్రమాదంలో ఓ వృద్ధుడు అక్కడికక్కడే మృతిచెందిన విషాద ఘటన కరీంనగర్‌లో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. చిగురుమామిడి మండలం లంబాడీపల్లి గ్రామానికి చెందిన అన్నం మల్లారెడ్డి (78) బుధవారం వ్యవసాయ పనులకు అవసరమైన వస్తువులు కొనుగోలు చేసేందుకు కరీంనగర్‌కు వచ్చాడు.వ్యవసాయ పనులకు కావాల్సిన సామగ్రి కొనుగోలు చేసేందుకు వచ్చిన మల్లారెడ్డి, అనంతరం తన పని ముగించుకుని వెళ్తుండగా కోతిరాంపూర్ సిగ్నల్ రోడ్ వద్ద ప్రమాదానికి గురయ్యాడు. రామగుండం వైపు వెళ్తున్న టీజీ 12 టీ 4984 నంబర్ గల లారీ అతివేగంగా వచ్చి మల్లారెడ్డిని ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు.లారీ ఢీకొట్టడంతో మల్లారెడ్డి తీవ్రంగా గాయపడి రోడ్డుపై పడిపోయాడు.ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉండటంతో ఆయనకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందాడు.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ప్రమాదానికి సంబంధించిన వివరాలను సేకరించారు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు.ప్రమాదానికి కారణమైన లారీని,డ్రైవర్ వివరాలను పోలీసులు పరిశీలిస్తున్నారు.మృతుడి కుమార్తె విజయలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు వన్‌టౌన్ సీఐ రామ్‌చందర్‌రావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ప్రమాదానికి గల పూర్తి కారణాలు,లారీ డ్రైవర్ నిర్లక్ష్యంపై పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు.

# స్టూడెంట్ మార్చ్“ విజయవంతం చేయండి..

**- బిజెపి జిల్లా అధ్యక్షుడు సాయిని మల్లేశం..**

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి )**



భారతీయ జనతా యువమోర్చా కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో గురువారం రోజున తలపెట్టిన “ఫీజుల బకాయి – బిజెపి లడాయి“ “స్టూడెంట్ మార్చ్“ ప్రోగ్రాం ను విజయవంతం చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు సాయిని మల్లేశం పిలుపునిచ్చారు. ఫీజు రియం బర్స్మెంట్ బకాయిల కోసం , విద్యార్థుల భవిష్యత్తు కోసం బీజేవైఎం ఆధ్వర్యంలో గీతా భవన్ నుండి కలెక్టరేట్ వరకు నిర్వహించనున్న స్టూడెంట్ మార్చ్ ర్యాలీ కి యువకులు, విద్యార్థులు భారీ ఎత్తున తరలిరావాలని కోరారు. పెండింగ్ రియంబర్స్‌మెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ “ఫీజుల బకాయి – బిజెపి లడాయి“ పేరిట బీజేవైఎం ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు కొనసాగుతున్నాయని, అందులో భాగంగా కరీంనగర్‌లో తలపెట్టిన ఈ భారీ ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ నిరసన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర అధ్యక్షులురాంచందర్ రావు , బీజేవైఎం రాష్ట్ర అధ్యక్షులుకుండే గణేష్ హాజరవుతారని తెలిపారు.

# ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా మానేరు బ్రిడ్జి నిర్మించాలి

**- మైలారం మైసమ్మ గుట్ట నుంచి కరీంనగర్ సప్తగిరి కాలనీ వరకు నిర్మాణానికి డిమాండ్**

**- మూడు మండలాల ప్రజల నిరసన దీక్ష**



**కరీంనగర్ టౌన్ ఆగస్టు 19 (ప్రజా జ్యోతి )**

లి ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా మానేరు నదిపై మైలారం మైసమ్మ గుట్ట నుంచి కరీంనగర్‌లోని సప్తగిరి కాలనీ వరకు బ్రిడ్జి నిర్మించాలని భూ సాధన పోరాట కమిటీ అధ్యక్షుడు, యువ న్యాయవాది జక్కనపల్లి గణేష్ డిమాండ్ చేశారు. బ్రిడ్జి జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ఎదుట చేపట్టిన నిరసన దీక్షలో ఆయన పాల్గొని మాట్లాడారు.లి గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల పరిధిలోని గ్రామాల ప్రజలు జిల్లా కేంద్రానికి చేరుకోవడానికి సరైన రహదారి సౌకర్యం లేక విద్య, ఉపాధి అవకాశాలకు దూరమవుతున్నారని గణేష్ ఆవేదన వ్యక్తం చేశారు. మానేరు పరివాహక గ్రామాల రైతులు కూరగాయలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులు, పాలను జిల్లా కేంద్రానికి సరఫరా చేస్తున్నప్పటికీ రవాణా సౌకర్యాలు సరిగా లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

విద్యార్థులు, వ్యవసాయ కూలీలు, చిన్నతరహా వ్యాపారులు తమ అవసరాల కోసం జిల్లా కేంద్రానికి రావడం కష్టంగా మారిందన్నారు. ప్రమాదాలు, పాముకాటు, ప్రసవాలు వంటి అత్యవసర పరిస్థితుల్లో బాధితులను సకాలంలో ఆసుపత్రులకు తరలించేందుకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయని పేర్కొన్నారు.

మానేరు ప్రాజెక్టు నిర్మాణ సమయంలో ముంపు గ్రామాలతో పాటు మానేరు పరివాహక ప్రాంతాల ప్రజలు కూడా తమ భూములను త్యాగం చేశారని గణేష్ గుర్తుచేశారు. మూడు మండలాల ప్రజల చిరకాల డిమాండ్ మేరకు మైలారం మైసమ్మ గుట్టసప్తగిరి కాలనీ మధ్య బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు.

ఈ కార్యక్రమంలో హనుమాజిపల్లి సర్పంచ్ అంజిరెడ్డి, మాదాపూర్ సర్పంచ్ మ్యాదరి శ్రీనివాస్, రైతు కూలి సంఘం నాయకుడు బామండ్ల రవీందర్, విలాసాగరం రామచంద్రం, స్వామిరెడ్డి, గడ్డం రాజేశ్వర్‌రెడ్డి, జక్కనపల్లి సత్తయ్య, సుద్దాల రాజమల్లు, రంగనవేని తిరుపతి, కుమార్, జక్కనపల్లి రాజకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

**- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి**

**కరీంనగర్ బ్యూరో,ఆగస్టు 19 (ప్రజాజ్యోతి )**



హైదరాబాద్ నుంచి రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి ఎస్ఐఆర్ ప్రక్రియపై సమీక్షించారు. కరీంనగర్ జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా కలెక్టరేట్ క్యాంప్ కార్యాలయం నుంచి సమావేశంలో పాల్గొన్నారు.ఎస్ఐఆర్‌లో భాగంగా ఓటర్ల మ్యాపింగ్, మ్యాపింగ్ కాని ఓటర్లు, వివరాల్లో వ్యత్యాసాలు ఉన్న ఓటర్ల గుర్తింపుపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సుదర్శన్ రెడ్డి ఆదేశించారు. ఫారాల పంపిణీ, సేకరణ పూర్తయిన అనంతరం మ్యాపింగ్ కాని, వివరాల్లో వ్యత్యాసాలున్న ఓటర్లకు నోటీసులు జారీ చేయాలని సూచించారు. నోటీసులు అందుకున్న వారు నిర్ణీత తేదీ, సమయంలో హాజరై పౌరసత్వాన్ని నిర్ధారించే సంబంధిత ధ్రువపత్రాలను సమర్పించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన 11 రకాల ధ్రువపత్రాలను పరిగణనలోకి తీసుకోవాలని స్పష్టం చేశారు.ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 16 వరకు క్లెయిమ్‌లు, అభ్యంతరాలను స్వీకరించాలని, అక్టోబర్ 15 వరకు నోటీసుల జారీ ప్రక్రియను పూర్తి చేసి నిబంధనల ప్రకారం తదుపరి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. జిల్లాల్లో చేపడుతున్న చర్యలకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించి రాష్ట్ర స్థాయికి పంపాలని సూచించారు. ఎస్ఐఆర్ ప్రక్రియను సులభంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇవ్వాలని కలెక్టర్లను ఆదేశించారు. ఓటర్లకు ఎస్ఐఆర్‌పై పూర్తిస్థాయి అవగాహన కల్పించి, అవసరమైన ధ్రువపత్రాలతో నిర్ణీత సమయంలో హాజరయ్యేలా చూడాలని సూచించారు. నోటీసుల జారీ నుంచి క్లెయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారం వరకు ప్రతి దశను సమన్వయంతో పర్యవేక్షిస్తూ, నిర్ణీత గడువులో ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా మాట్లాడుతూ జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. జిల్లాలో 61,886 మంది ఓటర్లు మ్యాపింగ్ కాలేదని, మరో 2,08,308 మంది ఓటర్లు అనామలీస్ కింద ఉన్నారని పేర్కొన్నారు. వీరందరికీ నిబంధనల ప్రకారం నోటీసులు అందజేస్తామని తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్‌లో సంబంధిత ఎన్నికల అధికారులు, ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఎంఈఓ మోహన్‌రెడ్డికి ఘన సన్మానం

**బుగ్గారం, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి):**



బుగ్గారం మండల నూతన విద్యాధికారి (ఎంఈఓ)గా బాధ్యతలు స్వీకరించిన మోహన్‌రెడ్డిని కాంగ్రెస్ పార్టీ నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నగునూరి నర్సగౌడ్ ఆధ్వర్యంలో నాయకులు ఎంఈఓ కార్యాలయంలో ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మోహన్‌రెడ్డి నేతృత్వంలో మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతోపాటు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల మెరుగుదలకు, విద్యా ప్రమాణాల పెంపునకు కృషి చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కూడా ప్రత్యేక చొరవ చూపాలని సూచించారు. విద్యాభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ తరఫున అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు.కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దనవేణి శంకర్, గ్రామ శాఖ అధ్యక్షుడు కోడిమ్యాల రాజన్న, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ తాడెపు లింగన్నతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫోటోగ్రఫీ ఒక గొప్ప కళ

## - అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి



**కరీంనగర్ టౌన్, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి )**

ఫోటోగ్రఫీ ఒక గొప్ప కళ మాత్రమే కాకుండా, మధుర జ్ఞాపకాలను తరతరాలకు పదిలపరిచే అద్భుతమైన మాధ్యమమని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అన్నారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ విద్యాసంస్థల కేంద్ర కార్యాలయంలో వివిధ దినపత్రికలకు చెందిన ఫోటోగ్రాఫర్లకు ఆత్మీయ సమావేశం, సత్కార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఫోటోగ్రఫీకి ఎంతో గొప్ప చరిత్ర ఉందన్నారు. కాలానుగుణంగా ఫోటోగ్రఫీలో అనేక సాంకేతిక మార్పులు వచ్చినప్పటికీ, ఒక క్షణాన్ని శాశ్వత జ్ఞాపకంగా మలిచే ఫోటోగ్రఫీ ప్రాధాన్యత ఎప్పటికీ తగ్గదని పేర్కొన్నారు.ఒక మంచి ఛాయాచిత్రం ఒక సంఘటనను, భావోద్వేగాన్ని భవిష్యత్ తరాలకు కళ్లకు కట్టినట్లు చూపించగలదని తెలిపారు. ఫోటోగ్రఫీ ద్వారా మధురానుభూతులను, మరపురాని జ్ఞాపకాలను జీవితాంతం పదిలపరుచుకోవచ్చన్నారు. సమాజంలో సానుకూల మార్పులకు కూడా ఫోటోగ్రఫీ ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు.ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా వివిధ పత్రికలకు చెందిన ఫోటోగ్రాఫర్లను డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ఆత్మీయంగా సత్కరించారు. సత్కారం పొందిన వారిలో సుకూర్, శైలేందర్ రెడ్డి, కిరణ్, జనార్దన్, మోసిన్, శ్రీధర్, రంజిత్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన మండల కార్యాలయాలకు మోక్షం లభించేనా ?

## - ఏళ్లు గడిచినా శాశ్వత భవనాలకు నోచుకోని దుస్థితి,

## - అద్దె, తాత్కాలిక భవనాల్లోనే పాలన.. ప్రజలకు తప్పని ఇబ్బందులు,




అద్దె భవనంలో కొనసాగుతున్న ఎంపీడీవో కార్యాలయం



అద్దె భవనంలో కొనసాగుతున్న తహసిల్దార్ కార్యాలయం

**ఎండపల్లి, ఆగస్టు 19, ప్రజా జ్యోతి,**

జగిత్యాల జిల్లాలో ఎండపల్లి మండలం 2022లో నూతన మండలంగా ఆవిర్భవించింది. వెల్గటూర్ మండలాన్ని పునర్విభజించి ఎండపల్లిని మండల కేంద్రంగా ఏర్పాటు చేశారు. 2022 అక్టోబర్ 21న గత ప్రభుత్వం లో అప్పటి సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తహసీల్దార్ కార్యాలయాన్ని ప్రారంభించారు


కొత్త మండలం ఏర్పడి సుమారు నాలుగేళ్లు గడుస్తున్నా నూతన మండల కార్యాలయాలకు శాశ్వత భవనాల నిర్మాణం పూర్తికాకపోవడం విమర్శలకు తావిస్తోంది. మండల హోదా రావడంతో ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత చేరువవుతాయని ఆశించినా.కార్యాలయాలకు సరైన వసతులు లేకపోవడంతో ఆ ఆశలు పూర్తిస్థాయిలో నెరవేరడం లేదు.మండల స్థాయిలో కీలకమైన రెవెన్యూ, పంచాయతీరాజ్, తదితర శాఖల కార్యకలాపాలు కొనసాగుతున్నప్పటికీ, చాలా కార్యాలయాలకు శాశ్వత భవనాలు లేకపోవడంతో సిబ్బంది, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అందుబాటులో ఉన్న తాత్కాలిక లేదా అద్దె భవనాల్లోనే విధులు నిర్వహించాల్సిన పరిస్థితి నెలకొంది.

### మండలం ఏర్పడి సుమారు నాలుగేళ్లు.. మారని పరిస్థితి,,

మండలం ఏర్పడిన సమయంలో నూతన కార్యాలయ భవనాలు నిర్మించి అన్ని శాఖలను ఒకే చోట అందుబాటులోకి తీసుకువస్తామని అధికారులు, ప్రజాప్రతినిధులు హామీలు ఇచ్చారు. అయితే ఏళ్లు గడుస్తున్నా ఆ హామీలు కార్యరూపం దాల్చకపోవడంతో ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. కార్యాలయాలకు స్థలం, నిధులు, నిర్మాణ ప్రక్రియ వంటి అంశాలపై స్పష్టత లేకపోవడం పరిస్థితిని మరింత జటిలం చేస్తోంది.

### ప్రజలకు తప్పని అవస్థలు..

వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించిన పనుల కోసం మండల



కేంద్రానికి వచ్చే ప్రజలు కార్యాలయాల కోసం ఒకచోట నుంచి మరోచోటకు తిరగాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది. ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, దూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అన్ని శాఖలకు సొంత భవనాలు, అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తే ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సులభంగా అందే అవకాశం ఉంది.అలాగే కార్యాలయాల్లో తగినంత స్థలం లేకపోవడంతో సిబ్బంది కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రికార్డుల భద్రత, ఫైళ్ల నిర్వహణ, ప్రజల కోసం వేచి ఉండే ప్రదేశం, తాగునీరు, మరుగుదొడ్లు తదితర మౌలిక సదుపాయాలు పూర్తి స్థాయిలో లేకపోవడం వల్ల విధుల నిర్వహణకు ఆటంకాలు ఏర్పడుతున్నాయని పలువురు పేర్కొంటున్నారు.

### ప్రభుత్వం , అధికారులు దృష్టి సారించాలి...

నూతన మండలానికి అవసరమైన అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించేందుకు ఇప్పటి ప్రజా ప్రభుత్వంగా చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని మండలం ఏర్పడి సుమారు నాలుగేళ్లు గడుస్తున్న నేపథ్యంలో ఇకనైనా కార్యాలయాల నిర్మాణానికి సంబంధించిన ప్రక్రియను వేగవంతం చేసి ప్రజలకు మెరుగైన పాలన అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు

# జర్నలిస్టుకు రక్తదానం చేసిన తోటి స్నేహితుడు

**మేడిపల్లి ఆగస్టు 19**

**ప్రజా జ్యోతి**






జగిత్యాల జిల్లా మేడిపల్లి మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ కుందారపు ప్రభాకర్ కు ఇటీవల రెండు కిడ్నీలకు ఇన్ఫెక్షన్ వచ్చి అనారోగ్యానికి గురికావడంతో ఆసుపత్రిలో చేరాడు. డయాలసిస్ చెసే క్రమంలో రక్తం తక్కువగా ఉన్నదని డాక్టర్లు ప్రభాకర్ కుటుంబ సభ్యులకు తెలపడంతో మండల కేంద్రానికి చెందిన రాజేశ్వర్ రెడ్డి ద్వారా తన స్నేహితులకు ఫోన్ చేయగా బొంతల శివ అనే వ్యక్తి వచ్చి రక్తదానం చేసాడు. ఆపదలో ఉన్న కుటుంబానికి రక్తదానం చేసి సమాజానికి ఆదర్శంగా నిలిచిన శివ కు ఏటీఎం హాస్పిటల్ డా: చంద్ర శేఖర్ హాస్పిటల్ సిబ్బంది, ప్రభాకర్ కుటుంబ సభ్యులు స్నేహితులు కృతజ్ఞతలు తెలిపారు.

# సన్న వడ్లకు ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి :ఏఓ జ్యోతి

**కొడిమ్యాల, ఆగస్టు 19,(ప్రజాజ్యోతి):**

వానాకాలం2026లో ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఏడు రకాల సన్న వరి విత్తనాలు సాగు చేసే రైతులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో తమ వివరాలను నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి.జ్యోతి సూచించారు. సన్న రకాల సాగుకు ప్రభుత్వం అందించే బోనస్ పొందాలంటే సాగు వివరాల నమోదు తప్పనిసరి అని తెలిపారు.ప్రభుత్వం గుర్తించిన బీపీటీ5204 (సాంబ మసూరి), ఆర్ఎన్ఆర్15048 (తెలంగాణ సోనా), హెచ్ఎంటీ సోనా, జై శ్రీరామ్, కేఎన్ఎం1638 (కూనారం సన్నలు), డబ్ల్యూజీఎల్44 (సిద్ధి), కేఎన్ఎం7715 రకాలకే ఈ సీజన్‌లో బోనస్ వర్తించనుందని,రైతులు విత్తనాలను ఏ డీలర్ వద్ద కొనుగోలు చేశారో అక్కడ పాస్‌బుక్ వివరాలు, మొబైల్ నంబర్, విత్తన రకం, ఎన్ని బ్యాగులు కొనుగోలు చేశారనే వివరాలను నమోదు చేయించుకోవాలన్నారు. ఇతర మండలాల్లో విత్తనాలు కొనుగోలు చేసిన వారు ఆయా మండలాల డీలర్ల వద్ద వివరాలు నమోదు చేయించుకోవాలని సూచించారు.డీలర్ వద్ద కాకుండా పరిశోధనా సంస్థలు, ఇతర రైతుల నుంచి లేదా సొంత విత్తనాలతో సాగు చేస్తున్న రైతులు సంబంధిత ఏఈఓకు స్వీయ ధ్రువీకరణ పత్రం అందజేసి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలి.సెప్టెంబరు 10లోగా నమోదు పూర్తిచేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కోరారు.



# సాంకేతిక విద్యను నిర్వీర్యం చేసే నిర్ణయాలు వెనక్కి తీసుకోవాలి

- జీవో 97 రద్దు కోసం ఉద్యమిస్తాం
- శక్తి పాలసీని వెనక్కి తీసుకోవాలి
- పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం వద్దు
- విద్యార్థుల హక్కుల కోసం గళమెత్తిన అజర్ భాయ్



**కోరుట్ల,ఆగస్ట్ 19 ప్రజాజ్యోతి**

రాష్ట్ర ప్రభుత్వం సాంకేతిక విద్యాశాఖను నిర్వీర్యం చేసే విధంగా తీసుకుంటున్న నిర్ణయాలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుట్ల నియోజకవర్గ తెలంగాణ రక్షణ సేన సీనియర్ నాయకుడు అజర్ భాయ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని వేలాది మంది విద్యార్థులకు నాణ్యమైన సాంకేతిక విద్యను అందిస్తూ, వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తున్న పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం, దానిని నిర్వీర్యం చేసే చర్యలకు పాల్పడటం సరికాదన్నారు.సాంకేతిక విద్యాశాఖను యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీలో విలీనం చేయాలనే ఆలోచనను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని ఆయన కోరారు. అలాగే పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థపై ప్రభావం చూపే జీవో నంబర్ 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.పాలిటెక్నిక్ కళాశాలల్లో విద్యార్థులకు మెరుగైన మౌలిక వసతులు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, నాణ్యమైన బోధన, ఉద్యోగ అవకాశాలకు అనుగుణంగా కోర్సులను అందుబాటులోకి తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకోవాలని సూచించారు.అదేవిధంగా సాంకేతిక విద్యార్థులు, అధ్యాపకులు, ఉద్యోగులపై ప్రతికూల ప్రభావం చూపే శక్తి పాలసీని కూడా ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని అజర్ భాయ్ డిమాండ్ చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం సంబంధిత వర్గాలతో చర్చించి సమస్యలకు పరిష్కారం చూపాలని, లేనిపక్షంలో విద్యార్థులు, ప్రజల తరపున తెలంగాణ రక్షణ సేన ఆధ్వర్యంలో మరింత బలమైన ఉద్యమాన్ని చేపడతామని ఆయన హెచ్చరించారు.

# కోరుట్ల కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు

**కోరుట్ల, ఆగస్ట్ 19 ప్రజాజ్యోతి**

కోరుట్ల కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం 187,వ ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫోటోగ్రాఫర్ల సంఘం సూచనల మేరకు పట్టణంలోని తోటి ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లతో కలిసి జెండా ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లూయిస్ డాగురేను స్మరించుకుంటూ కేక్ కట్ చేశారు. అనంతరం స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ లో పండ్లు, బ్రెడ్స్ పంపిణీ చేశారు. గవర్నమెంట్ స్కూల్ విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్, పెన్సిల్ తో పాటు స్లేట్స్ ను బహూకరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల కెమెరా అధ్యక్షులు తడుక సత్యనారాయణ, సెక్రెటరీ భారతాల నరేందర్, కోశాధికారి: నారవేణి విజయ్, చలిగంటి వినోద్ కుమార్, శంకర్, దత్తు, రాజేందర్, షోయబ్, మధు, అజయ్, సురేష్, రాజు, ప్రతాప్, సాయి కృష్ణ, సతీష్, సురేందర్, రమేష్, ప్రవీణ్, అనిల్, నరేష్, మహేష్, శ్యామ్, మురళి, రిషి, రితిక్, కోరుట్ల కెమెరా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.






# రాజకీయాలకు అతీతంగా నగర అభివృద్ధి సాగాలి

- ఎమ్మెల్యే గంగుల కమలాకర్
- మున్సిపల్ అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షా సమావేశం

**కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి )**

పారిశుద్ధ్యం, లోతట్టు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశం ప్రతీ డివిజన్‌కు సమానంగా నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలి నగర అభివృద్ధిని రాజకీయాలకు అతీతంగా, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు తీసుకెళ్లాలని కరీంనగర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి గంగుల కమలాకర్ స్పష్టం చేశారు. పార్టీలకు తావు లేకుండా కేవలం నగర అభివృద్ధి ఒక్కటే లక్ష్యంగా అధికారులు, ప్రజాప్రతినిధులు కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో మున్సిపల్ కమిషనర్ కపుల్ దేశాయ్ మరియు ఇంజనీర్ అధికారులతో కలిసి నగర అభివృద్ధిపై ఆయన సమగ్ర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నగరంలో ప్రస్తుతం నెలకొన్న వివిధ ప్రజా సమస్యలపై చర్చించి, వాటికి తక్షణ పరిష్కారం చూపే దిశగా అధికారులకు స్పష్టమైన మార్గనిర్దేశం చేశారు.పారిశుద్ధ్యం, విద్యుత్ నిర్వహణ: నగరంలో పారిశుద్ధ్య నిర్వహణ ఎక్కడా లోపించకుండా ఎప్పటికప్పుడు పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అదేవిధంగా ఎలక్ట్రికల్ సదుపాయాలను మెరుగుపరచడానికి తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకుని ముందుకు వెళ్లాలని సూచించారు. వర్షాకాలం నేపథ్యంలో వర్షపు నీటితో లోతట్టు ప్రాంతాలు జలమయం కాకుండా ముందస్తుగా అప్రమత్తం కావాలన్నారు. ప్రమాదకర ప్రాంతాలను గుర్తించి తగిన నివారణ చర్యలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్‌తో పాటు బీఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ అనిల్ కుమార్ గౌడ్, మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, కార్పొరేటర్లు నలువాల రవీందర్, గుగ్గిల్లపు జయశ్రీ, సుధగోని మాధవి, జమ్ము, యూసుఫ్, అలీ, గడ్డి ప్రదీప్, మల్లేశం, పలువురు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కలికోట సురమ్మ కాలువకు రూ.35.50 కోట్ల నిధులు

- భీమారంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో సీఎం, మంత్రి, ఎమ్మెల్యేలకు పాలాభిషేకం

**భీమారం, ఆగస్టు 19: (ప్రజాజ్యోతి)**

కలికోట సురమ్మ ప్రాజెక్టు కాలువ నిర్మాణానికి రూ.35.50 కోట్ల నిధులు మంజూరు చేసిన సందర్భంగా భీమారం మండల కేంద్రంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగిరెడ్డి నరేష్‌రెడ్డి నాయకత్వంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.కలికోట సురమ్మ ప్రాజెక్టు కాలువ నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంతో భీమారం మండల రైతుల ఎన్నో ఏళ్ల కల సాకారం కానుందని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. కాలువ నిర్మాణం పూర్తయితే వేలాది ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. రైతుల సమస్యలను గుర్తించి నిధులు మంజూరు చేయడంలో కృషి చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు



నీరటి మల్లేశం, జిల్లా కార్యదర్శి ఉరుమట్ల లక్ష్మణ్, సర్పంచులు చెక్కపెల్లి స్వాతిసంజీవ్, దాసరి గణేష్, సోషల్ మీడియా ఇన్‌చార్జి భూరం అరుణ్‌కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు బక్కురి నరేష్, మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్, సీనియర్ నాయకులు చెక్కపెల్లి శంకర్, కొత్తపల్లి అజేయ్, ప్యాట నరహరి, బొడ్డు దామోదర్, ఆవ సాగర్, బండెల గంగాధర్, మల్లేశం, గుగ్గిళ్ల గంగారాం, గంగారాం, బైకం రాకేష్, ఎండీ అమీర్, పుట్ట రాజేందర్, అదువల రాజారెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



# స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

**బుగ్గారం, ఆగస్టు 19 (ప్రజాజ్యోతి ):**

బుగ్గారం గ్రామంలో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ప్రారంభించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు.కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, ఉప సర్పంచ్ జంగ లావణ్యశ్రీనివాస్, తహసీల్దార్ భూమేశ్వర్ , వార్డు సభ్యులు పాల్గొని లబ్ధిదారులకు కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా ప్రభుత్వం అందించే ప్రజా పంపిణీ వ్యవస్థ సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా కార్డులు ఉపయోగపడతాయని పేర్కొన్నారు. లబ్ధిదారులు తమ కార్డులను భద్రంగా ఉంచుకోవాలని సూచించారు.స్మార్ట్ రేషన్ కార్డులు అందుకోవడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, రేషన్ లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ పిల్లలకు ఉచిత దుస్తుల పంపిణీ

- చిన్నారుల శారీరక, మానసిక వికాసానికి అంగన్వాడీ కేంద్రాలు ఎంతో కీలకం
- కౌన్సిలర్ షాహనాజ్ సుల్తానా రిజ్వాన్



**కోరుట్ల,ఆగస్ట్ 19 ప్రజాజ్యోతి**

కోరుట్ల పట్టణంలోని 21వ వార్డు పరిధిలో గల అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఉచితంగా యూనిఫామ్స్, దుస్తుల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 21వ వార్డు కౌన్సిలర్ షాహనాజ్ సుల్తానా రిజ్వాన్ చిన్నారులకు స్వయంగా దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా షాహనాజ్ సుల్తానా రిజ్వాన్ మాట్లాడుతూ, అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని అన్నారు. పిల్లల శారీరక, మానసిక వికాసానికి అవసరమైన పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య పరిరక్షణ వంటి అంశాలపై అంగన్వాడీ కేంద్రాలు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నాయని పేర్కొన్నారు. చిన్నతనంలోనే పిల్లలకు మంచి పునాది ఏర్పడితే వారి భవిష్యత్తు మరింత బలంగా ఉంటుందని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను క్రమం తప్పకుండా అంగన్వాడీ కేంద్రాలకు పంపించాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి చిన్నారి సద్వినియోగం చేసుకునేలా తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. చిన్నారులకు ఉచితంగా దుస్తులు పంపిణీ చేయడం పట్ల పిల్లల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు. చిన్నారుల సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల పట్ల వారు హర్షం వ్యక్తం చేస్తూ, కాంగ్రెస్ ప్రభుత్వం పిల్లల సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ జులేక బేగం, చిన్నారుల తల్లిదండ్రులు, అంగన్వాడీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# పాలీటెక్నిక్ విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలి

- జీవో నంబర్ 97ను తక్షణమే రద్దు చేయాలి ఏబీవీపీ డిమాండ్
- శక్తి పాలసీని పాలీటెక్నిక్‌ను విలీనం చేసే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలి
- విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడితే ఉద్యమాన్ని ఉధృతం చేస్తాం




**కోరుట్ల,ఆగస్ట్ 19 ప్రజాజ్యోతి**

పాలీటెక్నిక్ విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని, విద్యార్థుల భవిష్యత్తుకు విఘాతం కలిగించే జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేయాలని ఏబీవీపీ డిమాండ్ చేసింది. ఏబీవీపీ కోరుట్ల శాఖ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పాలీటెక్నిక్ కళాశాల విద్యార్థులతో కలిసి కొత్త బస్‌స్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జగిత్యాల జిల్లా కన్వీనర్ మడవేణి సునీల్ మాట్లాడుతూ.. ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నంబర్ 97 వల్ల పాలీటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని జీవో నంబర్ 97ను ప్రభుత్వం తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే శక్తి పాలసీని పాలీటెక్నిక్ కళాశాలతో విలీనం చేసే ప్రతిపాదనను ఏబీవీపీ తీవ్రంగా వ్యతిరేకిస్తోందని తెలిపారు. పాలీటెక్నిక్ కళాశాల స్వయంప్రతిపత్తి, విద్యార్థులకు అందుతున్న వసతులు, సాంకేతిక విద్యా ప్రమాణాలను దెబ్బతీసే నిర్ణయాలను ప్రభుత్వం తీసుకోరాదన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తక్షణమే తన నిర్ణయాలను పునఃపరిశీలించాలని కోరారు. విద్యార్థుల హక్కులకు, సాంకేతిక విద్యా వ్యవస్థకు నష్టం కలిగించే నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోకపోతే



రాబోయే రోజుల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని మడవేణి సునీల్ ప్రభుత్వాన్ని, సంబంధిత అధికారులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మహదేవ్, మనీష్, రశ్విత్, శ్రీతిన్, మణితేజతో పాటు పాలీటెక్నిక్ కళాశాల విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కార్మికులు కన్నెర్ర చేస్తే ప్రభుత్వాలకు పతనం తప్పదు

- ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు డిమాండ్
- కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల తీరుపై తీవ్ర స్థాయిలో ధ్వజం

**కోరుట్ల,ఆగస్ట్ 19 ప్రజాజ్యోతి**

కార్మికుల హక్కుల కోసం రాజీలేని పోరాటాలకు నిలయం ఏఐటీయూసీ చిరునామాన ఏఐటీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.బాలరాజు స్పష్టం చేశారు. కోరుట్ల డివిజన్లోని సి.ప్రభాకర్ భవన్లో ఏఐటియుసి జిల్లా నాలుగవ మహాసభ బుధవారం రోజున జరిగింది. ఈ సభలో బాలరాజు మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31,న దేశంలో తొలి కార్మిక సంఘంగా ఏఐటియుసి ఆవిర్భవించిందన్నారు. స్వతంత్రానికి పూర్వమే సామ్రాజ్యవాద బ్రిటిష్ పాలకులపై వీరోచిత పోరాటాలు చేసి ఫ్యాక్టరీలు పారిశ్రామిక వివాదాలు కనీస వేతన చట్టాలను సాధించిన ఘన చరిత్ర ఏఐటీయూసీ సొంతమన్నారు. కేంద్రంలోని మోడీ సర్కార్ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలపై నాయకులు ధ్వజమెత్తారు. పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్ ధరలు విపరీతంగా పెంచేసి సామాన్యుల నడ్డి విరుస్తున్నారని మండిపడ్డారు. దశాబ్దాలుగా పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్రం 4 కోడ్ లను మార్చేసి, పని గంటలు పెంచుతూ కార్మికులను కార్పోరేట్లకు బానిసలుగా మార్చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. శ్రమదోపిడికి పాల్పడుతున్న ప్రభుత్వాలపై కార్మిక లోకం తిరగబడితే పాలకుల పతనం తప్పదని హెచ్చరించారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల బతుకులు మారలేదన్నారు కనీస వేతనం పిఎఫ్ ఈఎస్ఐ అమలుకు నోచుకోక తీవ్ర శ్రమ దోపిడీకి గురవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. వీటిపై కార్మిక లోకం ఏకమై కేంద్ర ప్రభుత్వాల వ్యతిరేక విధానాలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 6 7 8 తేదీలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఏఐటీయూసీ తెలంగాణ రాష్ట్ర నాలుగవ మహాసభలు విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మహాసభలో బీడీ కార్మికులు అంగన్వాడి వర్కర్స్ మధ్యాహ్న భోజన కార్మికులు మున్సిపల్ కార్మికులు భవన నిర్మాణ కార్మికులు హమాలీ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ముందుగా అరుణ పతాకాన్ని సీనియర్ నాయకులు మౌలానా ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర నేతలు టేకుమల్ల సమ్మయ్య, మాడగాని ప్రవీణ్ కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి చెన్న విశ్వనాథం, బీడీ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, కొక్కుల శాంత, ఎండి ముక్రం, మునుగోరి హనుమంతు, వెన్న మహేష్, అంగన్వాడి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు సాయి ఈశ్వరి జిల్లా అధ్యక్షురాలు భాగ్యలక్ష్మి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఏసమేని గణేష్, రామిల్ల రాంబాబు, రాధ, ఇరువురాల భూమేశ్వర్, కిరణ్, ఎస్ దేవదాస్, అందే వంశీకృష్ణ, ఎండి సమీర్, మహమ్మద్ గని తదితరులు పాల్గొన్నారు.






# రహదారుల అభివృద్ధితోనే ప్రగతి పరుగులు

## - పెద్దపల్లి బైపాస్ ఏడాదిలోపు పూర్తి చేస్తాం

## - సుల్తానాబాద్ బైపాస్ మంజూరుకు ప్రత్యేక చొరవ

## జిల్లాలో గత పదేళ్లలో రూ.900 కోట్లు.. రెండున్నరేళ్లలో రూ.1,700 కోట్ల పనులు

## రైతులు ప్రత్యామ్నాయ పంటలు, ఆయిల్‌పామ్ సాగుపై దృష్టి పెట్టాలి:

## రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, దుద్దిల్ల శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు,

సుల్తానాబాద్, ఆగస్టు 19:( ప్రజా జ్యోతి )



రహదారుల అభివృద్ధి జరిగితేనే పారిశ్రామిక, వాణిజ్య రంగాలు వేగంగా అభివృద్ధి చెందుతాయని, తద్వారా స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రహదారుల అభివృద్ధికి పెద్దపీట వేస్తూ భారీగా నిధులు కేటాయిస్తోందని తెలిపారు. రహదారులు కేవలం రవాణా సౌకర్యాలకే పరిమితం కాకుండా ప్రాంతాల ఆర్థికాభివృద్ధికి ప్రధాన ఆధారమని పేర్కొన్నారు.సుల్తానాబాద్ మండలం గరేపల్లిలో రూ.219.67 కోట్ల విలువైన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్(హెచ్ఏఎం), నాన్‌ప్లాన్ రహదారి అభివృద్ధి పనులకు బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తదితరులతో కలిసి శంకుస్థాపన చేశారు.

### పెద్దపల్లి ప్రజలు మంచి నాయకుడిని ఎన్నుకున్నారు

ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ పెద్దపల్లి ప్రజలు మంచి నాయకుడిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని, ప్రభుత్వ విప్ విజయరమణారావు నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తున్నారని ప్రశంసించారు. ప్రజల అవసరాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి నిధులు మంజూరు చేయించడంలో ఆయన చొరవ చూపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన నెలలోపే పెద్దపల్లి బైపాస్ రహదారికి నిధులు మంజూరు చేశామని, ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని తెలిపారు.రాష్ట్రంలో రహదారి నిర్మాణానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యం ఇస్తోందని చెప్పారు. ప్రస్తుతం ఆర్అండ్‌బీ శాఖ పరిధిలో రూ.13 వేల కోట్లతో, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రూ.17 వేల కోట్లతో రహదారి పనులు కొనసాగుతున్నాయని వెల్లడించారు. హెచ్ఏఎం విధానంలో ప్రభుత్వం 40 శాతం, కాంట్రాక్టర్ 60 శాతం నిధులు సమకూర్చేలా పనులు చేపడుతున్నామని తెలిపారు. గరేపల్లిలో ప్రారంభించిన రహదారి పనులు వారం రోజుల్లో క్షేత్రస్థాయిలో ప్రారంభమవుతాయని, రెండేళ్లలో పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.బైపాస్ అత్యవసరం సుల్తానాబాద్ పట్టణం మీదుగా రాకపోకలు పెరగడంతో తరచూ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని మంత్రి పేర్కొన్నారు. పట్టణానికి బైపాస్ రహదారి అవసరం ఉందని, హైదరాబాద్‌రామగుండం మధ్య ప్రతిపాదిత గ్రీన్‌ఫీల్డ్ రహదారిలో సుల్తానాబాద్ బైపాస్‌ను చేర్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇందుకోసం కేంద్రంతో చర్చించి మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని తెలిపారు.రోడ్డు భద్రతా నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని, వాహనదారులు అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. రహదారి నిర్మాణంలో నాణ్యతకు ప్రాధాన్యం ఇవ్వాలని అధికారులను ఆదేశించారు.

### రూ.900 కోట్ల నుంచి రూ.1,700 కోట్లకు

ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మాట్లాడుతూ గత పదేళ్లలో పెద్దపల్లి జిల్లాలో కేవలం రూ.900 కోట్ల విలువైన రహదారి పనులు మాత్రమే మంజూరయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1,700 కోట్ల విలువైన పనులకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఆర్అండ్‌బీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో జిల్లాలో రహదారి అభివృద్ధికి కొత్త ఊపునిచ్చామని అన్నారు.పెద్దపల్లి బైపాస్ పనులకు నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించామని చెప్పారు. రహదారులు పూర్తయితే రైతులు తమ పంటలను, వ్యాపారులు ఉత్పత్తులను తక్కువ సమయంలో మార్కెట్లకు తరలించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. జిల్లాలో రైస్‌మిల్లులు అధికంగా ఉన్నందున గోదాముల సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు.

### ఆయిల్‌పామ్‌తో రైతుల ఆదాయం పెంచాలి

ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని రైతులు ప్రత్యామాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. ముఖ్యంగా ఆయిల్‌పామ్ సాగును విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్‌పామ్ పరిశ్రమ ప్రారంభానికి మరో 6 వేల ఎకరాల సాగు అవసరమని తెలిపారు.వ్యవసాయ యాంత్రీకరణ, డ్రిప్, స్ప్రింక్లర్, రుణమాఫీ తదితర కార్యక్రమాలకు ప్రభుత్వం పెద్దఎత్తున నిధులు వెచ్చిస్తోందన్నారు. రైతులకు ఎరువులు అందుబాటులో ఉంచడంతోపాటు పంటలను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని చెప్పారు. రైతుల ఆదాయం పెంచడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు.

### ఏడాదిలోపు పెద్దపల్లి బైపాస్

ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు మాట్లాడుతూ గత రెండున్నరేళ్లలో నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని తెలిపారు. మంత్రుల సహకారంతో సుమారు రూ.180 కోట్ల విలువైన హెచ్ఏఎం రహదారి పనులకు శంకుస్థాపన చేశామని చెప్పారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే పెద్దపల్లి బైపాస్‌కు మంజూరు వచ్చినప్పటికీ గతంలో పనులు ముందుకు సాగలేదని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రూ.82 కోట్లు మంజూరు చేయించామని తెలిపారు. భూసేకరణకు అవసరమైన మరో రూ.27 కోట్లను త్వరలో విడుదల చేయించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఏడాదిలోపు పెద్దపల్లి బైపాస్ నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని స్పష్టం చేశారు.జూలపల్లి మండల కేంద్రంలో రూ.15 కోట్లతో నాలుగు లేన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్ పనులు, కాల్వ శ్రీరాంపూర్‌లో రూ.7.35 కోట్లతో నాలుగు లేన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. గంగారం, ఉషన్నపల్లి, పాండిల్ల గ్రామాల్లో రూ.17 కోట్లతో సింగిల్ లేన్ రహదారులను డబుల్ లేన్‌గా విస్తరించే పనులకు శంకుస్థాపన చేశామని వివరించారు.

### సుల్తానాబాద్ ఐబీకి రూ.5 కోట్లు కోరిన ఎమ్మెల్యే

సుల్తానాబాద్ ప్రాంతంలో ప్రమాదాలను తగ్గించేందుకు బైపాస్ నిర్మాణం అత్యవసరమని విజయరమణారావు తెలిపారు. రాజీవ్ రహదారి పరిధిలో సుల్తానాబాద్ బైపాస్ నిర్మాణానికి అవకాశం ఉందని, భూసేకరణ ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉందన్నారు. బైపాస్ మంజూరుకు మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.పెద్దపల్లి నియోజకవర్గంలో ఒక్క పంట కాలంలోనే 2.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 40 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేసినట్లు తెలిపారు. రైతులకు సకాలంలో చెల్లింపులు చేశామని అన్నారు. మరో 60 వేల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థ్యం, 5 వేల మెట్రిక్ టన్నుల కోల్డ్‌స్టోరేజ్ మంజూరు చేయాలని కోరారు. సుల్తానాబాద్‌లో నూతన ఐబీ అతిథి గృహ నిర్మాణానికి రూ.5 కోట్లు మంజూరు చేయాలని మంత్రులను విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్యగౌడ్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ రాధాకృష్ణ, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, గోదావరిఖని డిప్యూటీ మేయర్ పారుపల్లి ఎల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.